RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers



హైదరాబాద్ 6 ఆగస్ట్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:56





ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ నేత మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో ఇండియా కూటమి యొక్క ఫ్లోర్ లీడర్ల సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ ప్రజల హక్కులను, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కొరకు మనమందరం కలిసి పార్లమెంట్‌లో గళమెత్తుదాం అన్నారు. ఈకార్యక్రమంలో రాహుల్‌గాంధీ ,ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసలుగా జీవిత పర్యంతం గడిపిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారిని తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి (ఆగష్టు-6) సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన నిర్విరామ కృషిని, సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. జయశంకర్ సార్ స్వరాష్ట్ర కలల జెండాను.. భవిష్యత్ అజెండాను ఎన్నడూ వదలిపెట్టలేదన్నారు. తెలంగాణే శ్వాసగా, ధ్యాసగా, లక్ష్యంగా బతికారని, కోట్లాది సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. తన జీవితం తెలంగాణకు అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం, ప్రజలు ఏవిధంగా నష్టపోయారో గణాంకాలతో సహా ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్ దేనని ముఖ్యమంత్రి కొనియాడారు. జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఆయన ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### రాష్ట్ర ఐటి శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

వార్తా 2 లో





ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా సభా స్థలిని పరిశీలించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ.లు మల్లు రవి, సురేష్ షెట్కార్, విప్ అది శ్రీనివాస్ తదితరు

## కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం

బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వార్తా 2 లో

## రేషన్ కార్డుల పంపిణీలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఆరాంఘర్ వద్ద గల మెట్రో క్లాసిక్ గార్డెన్‌లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుమరియు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి స్థానిక ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 8614 కార్డులకు అప్రూవల్ వచ్చిందన్నారు, ప్రస్తుతం 537 కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు.

రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా కార్డులు మంజూరు చేసి, నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో

కలెక్టర్ నారాయణ రెడ్డి ,RDO వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్ శంషాబాద్, గండిపేట్ మండలాల తాసిల్దార్లు, నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ఆగస్టులో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుంది - మంత్రి తుమ్మల

వార్తా 5 లో



## ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.



రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా సమావేశమై చర్చించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. మంత్రితోపాటు హాజరైన తెలంగాణ ఎంపీలు,

హైదరాబాద్-విజయవాడ: మల్కాపూర్ నుంచి విజయవాడ (అమరావతి) వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలు గా విస్తరించడంతో పాటు సర్వీస్ రోడ్లను నిర్మించాలని గడ్కరీని కోరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

డెత్ రోడ్డుగా పిలిచే హైదరాబాద్-విజయవాడ రహదారిపై (%చీఎ%-65) జూలై 27 న జరిగిన ప్రమాదంలో ఏపీకి చెందిన ఇద్దరు డీఎస్పీల మృతి చెందిన విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకువచ్చిన మంత్రి.. చలించిపోయిన గడ్కరీ.

5 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ప్రతీరోజు ప్రమాదాల వార్తలను వినడం, కొన్నిసార్లు ప్రత్యక్షంగా చూడటం బాధ కలిగిస్తుందని తన ఆవేదనను గడ్కరీతో పంచుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ.. ఆగష్టు 15 వ తేదీన నిర్వహించే ఫైనాన్స్ మీటింగ్ లో ఎన్.హెచ్-65 విస్తరణను ఆమోదిస్తామని.. త్వరితగతిన అంచనాలు రూపొందించి పంపాలని, వెంటనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డికి హామీ ఇచ్చిన గడ్కరీ.

ఆర్ఆర్ఆర్:

సంగారెడ్డి టూ చౌటుప్పల్: రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి భూసేకరణ పూర్తి చేసిన విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకువచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని గడ్కరీని కోరిన మంత్రి

4 వరుసలుగా నిర్మించాలనుకున్న రీజినల్ రింగ్ రోడ్డు ను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 6 వరుసలుగా నిర్మించేందుకు ఎస్టిమేషన్లు మాడిఫై చేస్తున్నామని, టెండర్లను సైతం అందుకు అనుగుణంగా ఫైనలైజ్ చేస్తమని గడ్కరీకి వివరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

రీవైజ్ ఇష్టిమేషన్ తో 3 నెలల్లో ఉత్తర భాగం పనులు మొదలు పెట్టాలని, అంతేకాకుండా ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం కూడా యుద్ధప్రతిపాదికన ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని గడ్కరీని కోరిన మంత్రి.

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ఇండస్ట్రీయల్ కారిడార్ గా రూపుదిద్దుకొనున్న నేపథ్యంలో వేగంగా పనులు చేపడితే అనుకున్న వ్యయంలోనే భూసేకరణ పూర్తవుతుందని.. ఆలస్యం జరిగితే భూసేకరణకు ధరలు పెరిగి ప్రాజెక్టుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని సవివరంగా గడ్కరీకి వివరించిన మంత్రి కోమటిరెడ్డి.

మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తిపై పాజిటివ్ గా స్పందించిన గడ్కరీ.. అలైన్ మెంట్ ప్రపోజల్స్ పంపితే, అనుకున్నదానికన్న ముందే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని గడ్కరీ హామీ.

ఎల్ బీ నగర్ – మల్కాపూర్ :

చింతల్ కుంట చెక్ పోస్ట్ నుంచి హయత్ నగర్, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు దాదాపు 5 కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్ గా నిర్మించడంతో పాటు నాగ్ పూర్ లో మాదిరిగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ గా నిర్మాణం చేపట్టాలని గడ్కరీని రిక్వెస్ట్ చేసిన మంత్రి.

కోమటిరెడ్డి చేసిన విజ్ఞప్తికి ఓకే తెలిపిన గడ్కరీ. అందుకు సంబంధించిన ప్రపోజల్స్ పంపిస్తే వెంటనే మంజూరీలు ఇస్తానని తెలిపిన గడ్కరీ.

ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం వియూపీలు నిర్మించడం వలన తీవ్రంగా ఇబ్బందులు పడుతామని ప్రభుత్వానికి స్థానిక ప్రజలు కోరుతున్నందున.. దాన్ని ఎలివేటెడ్ గా మంజూరీ చేయాలన్న మంత్రి కోమటిరెడ్డి రిక్వెస్ట్ కు సానుకూలంగా స్పందించిన గడ్కరీ.

హైదరాబాద్%-%శ్రీశైలం రోడ్డ్ జాతీయ రహదారి(ఎన్ హెచ్ -765) :

హైదరాబాద్ - శ్రీశైలం రహదారి: లో టైగర్ రిజర్వ్ నుంచి వెళ్తున్న ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్ గా గుర్తించాలన్న మంత్రి కోమటిరెడ్డి విజ్ఞాపనకు.. అలైన్ మెంట్ అప్రూవల్ ఇస్తూ మంజూరీ చేస్తానని హామి ఇచ్చిన మంత్రి గడ్కరీ.

ఈ రహదారి ప్రాంతం ప్రస్తుతం 62 కిలోమీటర్లు ఉందని, ఎలివేటెడ్ కారిడార్ గా మార్చితే నాలుగు కిలోమీటర్లు తగ్గి 58 కిలోమీటర్ల అవుతుందని తెలిపిన మంత్రి.

మిగతా 2లో

# ప్రజాబలం

6 ఆగస్ట్ 2025 బుధవారం


## ఆ ఒక్కటీ నేర్చుకుంటే..?

## ఏఐతో నో రిస్క్!

నేటి జాబ్ మార్కెట్లో మెషీన్ లెర్నింగ్, కోడింగ్‌ల హవా నడుస్తోంది. వీటిలో మంచి నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే ఈ ఉద్యోగాలకు కూడా ఏఐ నుంచి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రతి రంగంలోనూ టెక్నాలజీ ఆధారంగా సేవలు మొదలైపోయాయి. ఇక, టెక్నాలజీకి కొత్త అప్డేట్‌లా అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) అద్భుతాలు చేస్తోంది. గంటల్లో చేసే పనిని నిమిషాలు, సెకండ్లలో చేస్తూ ఆ పనిచేసే మనుషులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ లాంటి రంగాల్లో అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులకు సవాల్ విసురుతోంది. ఇప్పటికే కొన్ని సాంకేతిక, ప్రోగ్రామింగ్ పనుల్లో ఉద్యోగులకు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని అమెరికాకు చెందిన మార్కెటింగ్ ప్రొఫెసర్ స్కాట్ గాల్లోవే చెబుతున్నారు.. న్యూయార్క్ లోని ఓ యూనివర్సిటీలో మార్కెటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న స్కాట్ గాల్లోవే సొంతంగా ఓ కంపెనీని స్థాపించి దానిని విజయవంతంగా నడిపారు. తరువాత దానిని 130 మిలియన్ డాలర్లకు విక్రయించి భారీ లాభాలు ఆర్జించారు. ఆయన నేటి తరం యువతీ యువకుల కోసం కొన్ని కీలక విషయాలు తెలిపారు. ఉద్యోగం కోసం ప్రయత్నించే అభ్యర్థులకు 'స్టోరీ టెల్లింగ్' నైపుణ్యం చాలా కీలకం. ఇది నా అనుభవంతో తెలుసుకున్నాను. పూర్తిగా టెక్నాలజీపైనే ఆధారపడుతున్న ఈ రోజుల్లోనూ, మన మనస్సులో ఉన్నది అత్యంత ప్రభావవంతంగా చెప్పగలగడం చాలా కీలకం. తగిన సమాచారం, చిత్రాలు, ఇన్ఫోగ్రాఫిక్స్‌తో మన ఆలోచనలను వ్యక్తపర్చడం, ఇతరులకు వాటిపై అవగాహన కల్పించడం చాలా అవసరం. వాస్తవం ఏమిటంటే, కమ్యూనికేషన్ మాధ్యమాలు మారవచ్చు. కానీ చెప్పే విధానానికి మాత్రం ఎప్పుడూ ప్రాధాన్యం తగ్గదు. అందుకే ఈ స్టోరీ టెల్లింగ్ అనేది ఎప్పటికీ కాలం చెల్లని ప్రత్యేకమైన నైపుణ్యమని స్కాట్ వివరించారు. నేటి యువత చాట్ జీపీటీ లాంటి ఏఐ టూల్స్‌పై అతిగా ఆధారపడుతున్నారు. కానీ ఇది ప్రయోజనకరమైన అలవాటు కాదు. ఏఐ, కోడింగ్ అవసరమైనప్పటికీ, స్టోరీ టెల్లింగ్ లాంటి విలువైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఒక బ్రాండ్ ప్రతిష్టను పెంచడం లేదా తగ్గించడం అనేది స్టోరీ టెల్లింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. రానున్న రోజుల్లో చాట్ జీపీటీ లాంటి అత్యాధునిక టెక్నాలజీలు సైతం కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. న్యూరల్ నెట్‌వర్క్ వంటి సరికొత్త టెక్నాలజీలు తెరపైకి రావచ్చు, అప్పుడు కోడింగ్‌కు పూర్తిగా ప్రాధాన్యం తగ్గిపోతుంది. కానీ స్టోరీ టెల్లింగ్‌కు ఎప్పుడూ కాలం చెల్లదు.. ఈ కీలక నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. అందుకే.. స్కిల్స్ పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి. ఏఐని వాడుకోవాలి కానీ.. దానిపైనే ఆధారపడకూడదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా కొన్ని వృత్తులకు మాత్రం ప్రత్యామ్నాయంగా మారలేకపోతోంది. ఆయా వృత్తుల్లో మానవులదే పై చేయిగా నిలుస్తోంది. సృజనాత్మకత, భావోద్వేగాలకు సంబంధించిన మేధస్సు, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి ముఖ్యమైన పనుల్లో మనుషులను ఏఐ రీప్లేస్ చేయలేదు. అందులోనూ కౌన్సిలింగ్, ట్రస్ట్, ఎమోషనల్ కనెక్షన్‌తో సంబంధం ఉన్న పనులను చేయడం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరం కాదు. ఎందుకంటే చికిత్సకు సంబంధించిన పనులు, కౌన్సిలింగ్, సలహాలు ఇచ్చేందుకు మనసు, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. ఆర్టిస్టుల విషయంలో అంతే.. ఆర్ట్ అనేది పూర్తిగా ఓ మానవ స్పర్శ. దానిని మనుషులు మాత్రమే ఫీల్ అయ్యి వేయగలరు. ఆర్ట్‌లో హ్యూమన్ టచ్ చూపించిన ప్రభావం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చూపించలేదు. అలాగే వ్యూహకర్తలు, విశ్లేషకులు విషయంలోనూ అంతే. వీరు ప్రతికూల సమయాల్లో వ్యూహాత్మకంగా ఆలోచించి పరిస్థితికి తగినట్టుగా క్లిష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అలా కాదు. అది కేవలం డేటాను మాత్రమే విశ్లేషిస్తుంది. మనిషిలాగా దూరదృష్టితో ఆలోచించలేదు. ఇలా ఎన్నో రంగాలు ఏఐ మనుషులను రిప్లేస్ చేయలేనివి ఎన్నో ఉన్నాయి. ఏఐ శక్తిసామర్థ్యాలు రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ఫౌండేషనల్ కంప్యూటేషనల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలు ఇప్పటికీ చాలా కీలకం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోడింగ్‌లో సహాయం చేయగలిగినప్పటికీ.. అది ఇప్పటికీ లాజికల్‌గా ఆలోచించే, నిర్మాణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించే సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడుతుంది. కాబట్టి మీరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితే నిజమైన ఫండమెంటల్స్‌పై పట్టు సాధించమని సత్య నాదెళ్ల సందేశం ఇచ్చారు. కాకపోతే ఏఐతో మనం చేసే పని విధానం మారుతుంది. ఇప్పటివరకు మనం కోడ్ రాశాం. ఏఐతో ఆ అవసరం ఉండకపోవచ్చు. మనమందరం మరింత సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌లుగా మారబోతుండవచ్చు అని వివరించారు. ప్రపంచంలో ఎన్ని నూతన సాంకేతికలు వచ్చినా, మనుషులు మాత్రమే చేయగలిగిన రంగాలు ఎన్నో ఉన్నా యి. కాబట్టి నిరుద్యోగులు నిరాశ చెందకుండా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త కొత్త కోర్సులు నేర్చుకుంటే ఏఐ రిప్లేస్ చేయలేని ఉద్యోగాలలో సెటిల్ కావొచ్చు!

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### రాష్ట్ర ఐటి శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు







**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 5:**
రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు తప్పని సరిగా అందిస్తాం
రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.
రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవరాలల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్ది ళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.
మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం , మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలో గల జివిఆర్ కన్వెన్షన్ హాల్‌లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని అన్నారు. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని అన్నారు. అలాగే రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు మంత్రి శు భాకాంక్షలు తెలిపారు
గొప్ప వాళ్ళే సన్న బియ్యం తినేవారు, ప్రస్తుత పేదలు కూడా సన్న బియ్యం తీనాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డుల పై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పన సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు.
గత పాలకులుగత 10 సంవత్సరాలుగా అనేక మంది రేషన్ కార్డులకై ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు.
ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నేరుగా మీ-సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాలేదని నిరుత్సహాపడవద్దని, రేషన్ కార్డులు పంపిణీ రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నరు.
జిల్లాలో సుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను , మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారు, అతి త్వరలో ఇంకో 60 రేషన్ కార్డులను సిద్దం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సుమారు 2 లక్షల రేషన్ కార్డులను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని లబ్దిదారులకు అందిస్తున్నట్లు తెలుపుతూ, రేషన్ కార్డు దారులు లబ్దిపొందుతున్నట్లు తెలిపారు. పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు కూడా అమలు అవుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇచ్చే సమయంలో ఎలాంటి పొరపాట్ల తావులేకుండా చూడాలని సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తూన్నామన్నారు.
అర్హులైన 3 లక్షల 75 వేల మంది లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకు గాను ఇప్పటి వరకు దాదాపుగా రూ. 200 కోట్ల మేరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు.
అలాగే మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నామని, తద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడి కైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలకు డబ్బులు ఆదాఅవుతున్నాయని తెలిపారు.
రాష్ట్రంలో విద్యను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలననే లక్ష్యంతో ప్రతి జిల్లాకు రూ. 200 కోట్లు ఖర్చుచేసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ హాస్టల్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.
హైదరాబాద్ మహానగరం అయినందున ఇతర రాష్ట్రాల నుండి అనేక ప్రజలు వచ్చి నివసిస్తున్నారని, అందరికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జనాభాకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి జలాలను హైదరాబాద్ తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని తెలిపారు. అలాగే డ్రైనేజీ తో పాటు అన్ని మౌళిక వసతులు కల్పిపించుటకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి నీరుపేదకు ప్రతి నియోజకవర్గంలో పారదర్శకంగా 3500 చొప్పన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు.
ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మహిళల ఆర్థిక స్వాలంబనకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని అన్నారు.రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం, గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎ క్కడ కూడా రాజీ పడకుండా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పేదలు సంతోషంగా ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, అర్హత కలిగిన ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే తిరిగి అప్లై చేసుకోవాలని చీఫ్ విప్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చేందాలని తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ నూతన ఆహార భద్రతా కార్డులు కోసం జిల్లాలో అధిక మొత్తం దరఖాస్తులు వచ్చాయని, పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని తెలిపారు. పాత రేషన్ కార్డుల్లో నూతనంగా లబ్దిదారులను చేర్చామని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారునికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సుమారు 618 రేషన్ షాపులు ద్వారా దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు, మన దగ్గర పండిచే బియ్యాన్ని విదేశాలకు సరఫరా చేయడం అభినందనియమని, దాన్యం కొనుగోలు కు ఐకెపి మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందని, వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేటతం కావాలని కలెక్టర్ అన్నారు.
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా లబ్దిదారులకు దాదాపు కోటి రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస రెడ్డ, శామీర్ పేట్ తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డుల లబ్దిదారులు, తదితరలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం

### బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఆగష్టు 5 కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు

## ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ మన్నెగూడ :
ఈ రహదారికి సంబంధించి.. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న అంశాన్ని త్వరగా పూర్తి చేసి కాంట్రాక్టర్ ను ఒప్పించి త్వరితగతిన పనులు పూర్తిచేయడానికి సహకరించాలని అడిగిన మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వేగంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ.
ఇవే కాకుండా, సేతు బంధన్ మరియు సిఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నుంచి ప్రపోజల్స్ ఫర్ సాంక్షన్ కు మంత్రి కోమటిరెడ్డి రిక్వెస్ట్ చేయగా వచ్చే వారం మీ సెక్రటరీతో ప్రపోజల్స్ పంపించి మంజూరీ చేసుకొవాల్సింది చెప్పిన గడ్కరీ.
కేంద్రమంత్రి గడ్కరీతో సమావేశంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి కోమటిరెడ్డి.
తెలంగాణలో జాతీయ రహదారులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నాని.. అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.
ఉప్పల్ ఫ్లైఓర్ పనులపై నిరంతరం పర్యవేక్షిస్తున్నానని, వీటితో రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల అందించేందుకు హ్యామ్ విధానంలో ఇప్పటికే రోడ్లను ఎంపిక చేశామని తెలిపిన మంత్రి.
అడిగిన ప్రతీ రహదారి విజ్ఞప్తిని ఎంతో సహృదయంగా స్వీకరించి అన్ని రోడ్లకు మంజూరీలు ఇస్తానని తెలిపిన కేంద్ర మంత్రి గడ్కరీ కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

# ఆపరేషన్ కుంకీ సక్సెస్

తిరుపతి, ఆగస్టు 5, రాష్ట్రంలో 'ఆపరేషన్ కుంకీ' మొదలైంది. కర్ణాటక నుంచి తెచ్చిన కుంకీ ఏనుగులతో చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతమైంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును కుంకీలు దారి మళ్లించి, అడవుల్లోకి తరిమికొట్టాయి. కృష్ణ, జయంత్, వినాయక అనే పేరు గల కుంకీలు అటవీ ఏనుగులు పంటల వైపు రాకుండా అడ్డుకున్నాయి. మొగిలి గ్రా మ ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉంద నే సమాచారంతో అధికారులు కుంకీ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వర కూ సాగిన ఈ ఆపరేషన్‌లో కృష్ణ అనే కుంకీ చాలా చురు గ్గా పాల్గొందని అటవీశాఖ అధికారులు సోమవారం తెలిపారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెచ్చాక రెండు నెలల శిక్షణ అనంతరం ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపడతామన్నారుమామిడి తోటలు, అరటి తోటలు, మిర్చి తోటలు ఏ పంటనైనా నాశనం చేస్తున్నాయి. రైతులు కాపలా కాసినా ఏం లాభం లేదు. కొన్నిసార్లు ఇంటి పెరటిలోకి వచ్చేసి, గదుల వరకూ చేరిపోయాయి. అటవీ శాఖ ఎంత ప్రయత్నించినా ఏనుగుల గుంపు అదుపులోకి రాలేదు. అక్కడే రంగంలోకి దిగింది 'ఆపరేషన్ కుంకీ'! ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు అటవీ శాఖ ఒక ప్రత్యేక యోచనకు వెళ్లింది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి కూడా కావడంతో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులు తీసుకురావాలని నిర్ణయించారు. వీటిని సాధారణ ఏనుగులా అనుకోవద్దు. ఇవి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఏనుగులు. అడవిలో దారి తప్పిన, అల్లరి చేస్తున్న, ప్రజలకు ముప్పుగా మారిన ఏనుగుల్ని దారి మళ్లించడంలో ఇవి గజదళ పటాపంజలాలు. ఈసారి కృష్ణ, జయంత్, వినాయక్ అనే మూడు కుంకీ ఏనుగులు రంగంలోకి దిగాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఆపరేషన్‌లో ఇవి అద్భుతంగా పని చేశాయి. మొగిలి ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును పంటప్రాంతాల వైపు రాకుండా అడ్డుకుని, అటవీ దారుల్లోకి మళ్లించాయి. ఎంతోకాలం తర్వాత వచ్చిన గెలుపు శబ్దం రైతులకు ఇది చిన్న విజయం కాదు. ఇది పంట రక్షణ కాదే కాదు.. ప్రాణాల రక్షణ. గత కొన్ని వారాలుగా సరిహద్దు ప్రాంత రైతులు, గ్రామస్థులు భయంతో ఇళ్లే వదిలిపెట్టి పొలాల్లోకి వెళ్లటం మానేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వల్ల, ఆ గ్రామాల్లో మళ్లీ కాస్త నిశ్చింత శాసనం నెలకొంది. ఇది కేవలం మొదటి ఆపరేషన్ మాత్రమే. కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ శాఖ అధికారులకు, మావటిలకు, కావడిలకు అభినందనలు తెలియజేశారు. కుంకీ ఏనుగులు అంటే ఏమిటి? వీటి ప్రత్యేకత ఏంటి? కుంకీలు అంటే ఏనుగుల మధ్య అంతరంగిక భాషను, సంకేతాలను అర్థం చేసుకునే శిక్షణ పొందిన ప్రత్యేక ఏనుగులు. ఇవి సాధారణ గజరాజుల్లా అల్లరి చేయవు. మార్గదర్శకుల్లా, నియంత్రకుల్లా పని చేస్తాయి. అడవిలో తప్పిపోయిన ఏనుగులకు ఇది నీ దారి కాదు.. వెనక్కి వెళ్లు అన్నట్టుగా సంకేతాలు ఇస్తాయి. అటవీ శాఖ అధికారులు, మావటిలు వీటిపై అధిక నియంత్రణ కలిగి ఉంటారు కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇలాంటివి చాలా విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఆ మోడల్‌ను మొదటిసారి ఏపీకి తీసుకురావడం ఇది. రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్‌లోనే మంచి ఫలితాలు రావడం ప్రభుత్వ ప్రణాళికా విజయంలో భాగం అని చెప్పొచ్చు. ఈ తరహా చర్యల అవసరం ఎందుకు ఏర్పడింది? పర్యావరణ మార్పులు, అడవుల సంకుచితత వల్ల జంతువులు నివాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. వాటికి ఆహారం దొరకడం లేదంటే, తాగునీటి కోసం బయటకు వస్తున్నాయి. కానీ వాటివల్ల పంటలు నాశనం అవుతున్నాయి. కొన్నిసార్లు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. ఏనుగులు అతి పెద్ద వన్యమృగాలు కావడంతో, ఇవి రోడ్డుపైకి వచ్చాయంటే ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అవుతుంది. అందుకే వాటిని హింసించకుండా, వాటిని గమనించగలిగే, క్రమబద్ధంగా అడవిలోకి మళ్లించగలిగే మార్గంగా కుంకీలు ఉపయోగపడతాయి. ఇదే మొదటి అడుగు.. మరెన్నో ముందున్నాయి! పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా ఈ విజయవంతమైన మొదటి ఆపరేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఆపరేషన్ కుంకీని మరింత విస్తరించబోతోంది. తదుపరి ఆపరేషన్‌ను పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. సరిహద్దు రైతులకు భరోసా ఇవ్వడమే కాకుండా, వన్యప్రాణుల్ని హింసించకుండా నిర్వహించే విధానానికి ఇది మార్గదర్శకమవుతుంది. ఏనుగులు అడవిలో ఉన్నాయంటే.. అటవీ సంపద. కానీ అదే ఏనుగులు గ్రామాల్లోకి వస్తే ప్రమాదం. ఈ రెండు మధ్య సానుకూల సమతుల్యత కోసం కుంకీ ఏనుగుల జోక్యం అనివార్యం. ఈ విజయవంతమైన ఆపరేషన్‌కు అటవీ శాఖకు అభినందనలు తెలపాల్సిందే. అదే సమయంలో, రైతులకు నిజమైన భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం చూపుతున్న తక్షణ చర్యలకు ప్రజల నుంచే మంచి స్పందన రావాలి.

ఆపరేషన్ కుంకీతో సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా. ? కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం? పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగుల్ని.. కుంకీలు దారి మళ్లించాయి? తొలి ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలంటూ ట్వీట్ చేశారు. ఏనుగుల గుంపుల బారి నుంచి పంటలు, ప్రజల ప్రాణాలను కాపా డే దిశగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్ర భుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని, ఈక్రమంలో కుంకీలతో చేపట్టిన తొలి ప్రయత్నం ఫలించడానికి కృషి చేసిన మావటీలు, అటవీ అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. అడగ్గానే కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య, అటవీమంత్రి ఈశ్వర్ ఖండ్రేకు పవన్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# రగులుతున్న రాప్తాడు...

అనంతపురం, ఆగస్టు 5, రాయలసీమలో ఫ్యాక్షన్ తగాదాలు ఇంకా సమసిపోయినట్లు కనిపించడం లేదు. ఇటు వైసీపీ, అటు టీడీపీ నేతలు చేస్తున్న కామెంట్స్ ఇందుకు నిదర్శనం. పరిటాల రవి హత్య తర్వాత కొన్నాళ్లు పాటు ప్రశాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలో తిరిగి ఘర్షణ వాతావరణం తలెత్తింది. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిల మధ్య మాటల యుద్ధం పీక్స్ కు చేరుకుంది. తాడిపత్రిలోకి పెద్దారెడ్డిని అడుగుపెట్టనివ్వనని జేసీ, ఎలా అడ్డుకుంటాడో చూస్తానంటూ పెద్దారెడ్డి సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ఇదే రకమైన వ్యవహారం ఇప్పుడు అదే జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గంలోనూ కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే పరిటాల సునీత మధ్య వార్ మొదలయింది. ఇద్దరు నేతలు తగ్గేదేలేదంటున్నారు. రాప్తాడులో కొంతకాలం జగన్ పర్యటించిన తర్వాత ఇది మరింత తీవ్రంగా మారింది. రాప్తాడు నియోజకవర్గంలో అవినీతిపైన తాను పోరాటం చేస్తానని తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అంటుంటే.. గత ప్రభుత్వంలోనే అవినీతి విచ్చలవిడిగా జరిగిందని, త్వరలో తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని సునీతమ్మ అంటున్నారు. దీనిపై ప్రకాశ్ రెడ్డి స్పందించారు. తాను నాలుగైదు నెలలకు జైలుకు వెళ్లనని ఇరవై 0సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా ప్రకటించారు. గతంలోనూ పరిటాల రవీంద్ర అరాచకాలపై తాను పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను మానసికంగా సిద్ధంగా ఉన్నానని కూడా చెప్పారు అయితే దీనికి పరిటాల సునీత ఘాటుగా స్పందించారు. తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇరవై ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలని, అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ సునీతమ్మ హెచ్చరించారు. తాము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరినువ్వు చేసిన పాపాలు పండాయని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని పరిటాల సునీత సూచించారు. తమ ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. దీంతో రాప్తాడు నియోజకవర్గంలో ఎప్పుడు ఏం జరుగుతుందన్న టెన్షన్ నెలకొంది.

# పవన్ .. వన్ గా ఎదుగుతారా

## కాపు సామాజిక వర్గంలో చర్చ

అనంతపురం, ఆగస్టు 5, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎన్నికలకు ముందు ఉన్న పొలిటికల్ పాపులరిటీ ఇప్పుడు ఉందా? లేదా? అన్న చర్చజరుగుతుంది. విపక్షాలు సయితం పవన్ కల్యాణ్ ను అంత తేలిగ్గా విమర్శించడానికి ముందుకు రావడం లేదు. అందుకు ఒకే ఒక ప్రధానకారణం.. పవన్ కల్యాణ్ వెంట లక్షలాది మంది అభిమానులు ఉండటం ఒక కారణమయితే .. మరొకవైపు ప్రధానమైన, అధికారంలోకి రావడానికి ఎక్కువ స్థానాలు గెలిచి పాలన పగ్గాలు చేపట్టడానికి నెలవైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలే కారణం. పవన్ కల్యాణ్ కు గత ఎన్నికల్లో కేవలం అభిమానులు మాత్రమే కాకుండా కాపు సామాజికవర్గం కూడా వెనక నిలబడింది. తమ నేత అధికారంలోకి వస్తారని భావించి అందరూ ఒక్కటయి పవన్ కు సపోర్టు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది గడిచిన తర్వాత పవన్ కల్యాణ్ కు తాము చొక్కాలు చించుకుని మద్దతిచ్చినా తమ వైపు చూడటం లేదన్న బాధ కాపు సామాజికవర్గంలో వ్యక్తమవుతుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కాపు సామాజికవర్గం తీవ్రమైన అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. పవన్ కల్యాణ్ కు మద్దతిచ్చినందు వల్ల తమకు ప్రత్యేకంగా జరిగిన ఉపయోగం లేదని, తమ ప్రయోజనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోనూ పవన్ కల్యాణ్ సరిగా వ్యవహరించడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తమకు న్యాయపరంగా దక్కాల్సిన పథకాలు కూడా అందడం లేదని వారు వాపోతూ కామెంట్స్ పెడుతున్నారు. పథకాలు.. పదవులు... అధికారానికి రావడానికి తామే ప్రధాన కారణమని తెలిసినా పవన్ కల్యాణ్ మాత్రం దానిని పట్టించుకోకుండా కేవలం ఉప ముఖ్యమంత్రి గానే ఉంటూ కూటమి ప్రభుత్వంలో ఒక మంత్రిగానే వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వారిలో ఏర్పడిందంటున్నారు. తమకు అవసరమైన సాయం చేయలేనప్పుడు మనోడు అనుకోవడం కూడా వృధాయేనని బహిరంగంగా కామెంట్స్ చేస్తున్నారు. కనీసం రాజకీయ పదవులు కావచ్చు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కావచ్చు. తమను దూరం పెట్టినా కూడా పవన్ ప్రశ్నించడం లేదని అంటున్నారు. అయితే పవన్ కల్యాణ్ సన్నిహితులు మాత్రం లబ్దిదారుల అర్హత ఉన్నవారందరికీ కులాలు, మతాలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని, ఇందులో ప్రత్యేకించి సిఫార్సు చేయడం ఉండదని అంటున్నారు. మొత్తం మీద ఏడాది తర్వాత పవన్ పాపులారిటీపై కాపు సామాజికరవర్గంలో చర్చ జరుగుతోంది.

# పర్యటనలకే పరిమితమా

విజయవాడ, ఆగస్టు5, వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటనల్లో ఊపు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ గత ఐదేళ్ల పాలనపై మాత్రం ప్రజల మనసుల నుంచి తొలగిపోలేదు. జిల్లా పర్యటనలు సక్సెస్ అయినంత మాత్రాన సరిపోదు. గ్రౌండ్ లెవెల్ లో ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. కానీ జగన్ ఆ పని చేయకుండా తాను జిల్లాల్లో పర్యటిస్తూ కేవలం క్యాడర్, లీడర్ కు దగ్గరవుతున్నారు తప్పించి గత ఎన్నికల సమయంలో దూరమయిన వర్గాలను దగ్గరకు చేసుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పర్యటనలతోనే పార్టీకి హైప్ తెచ్చే ప్రయత్నం కొంత వరకూ సక్సెస్ అవుతుందేమో కాని, గెలిచేటంత లేదని మాత్రం వైసీపీ నేతలే చెబుతున్నారు. జగన్ జిల్లాల పర్యటనలు కూడా అధికార పక్షానికి విమర్శలు చేయడానికి ఊతమిచ్చే విధంగానే మారుతున్నాయి. పరామర్శల పేరుతో జగన్ జైలు యాత్రలు చేస్తున్నారు తప్పించి ప్రజలకు ఉపయోగపడే పర్యటనలు చేయడం లేదని పార్టీ నేతలే అంటున్నారు. ఇప్పటి వరకూ కేసులు నమోదయి జైళ్లలో ఉన్న నేతలను, జిల్లాల్లో పార్టీ ముఖ్య నేతల పరామర్శలకే పరిమితమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై జగన్ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పార్టీ నేతలకు, కార్యకర్తలకే వదిలేశారు. తాను మాత్రం ఇప్పటి వరకూ ప్రజా సమస్యలపై ఆందోళనకు మాత్రం దిగలేదన్నవిమర్శలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. రైతుల సమస్యలపై గుంటూరు, పొదిలి, బంగారు పాళ్యం వెళ్లినప్పటికీ ఎక్కువ యాత్రలు నేతల పరామర్శకేనని అంటున్నారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన విషయాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో జగన్ వివిధ అంశాలపై నిరాహార దీక్షలతో పాటు ధర్నాలుకూడా చేశారని, కానీ ఇప్పుడు ఆందోళన విషయంలో మాత్రం పాలు పంచుకోకుండా నేతలకే అప్పజెప్పడంపై కొందరు నేతలు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు. ఆ దీక్షలు.. ధర్నాలు జగన్ ను లీడర్ గా చేశాయి. కానీ ఇప్పుడు మాత్రం పరామర్శలకు, ఓదార్పు యాత్రలకు మాత్రమే పరిమితమవుతున్నారని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై అధికార పార్టీ దూకుడు పెంచుతుంటే జగన్ మాత్రం నిదానంగా వ్యవహరించడం మాత్రం క్యాడర్ ను కూడా ఒకింత అయోమయంలోకి నెడుతుంది. ఇప్పటికైనా జగన్ ప్రజా సమస్యలపై నేరుగా పోరాటం చేస్తే గెలుపునకు దగ్గరవుతామన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# గల్లా రీ ఎంట్రీ...



గుంటూరు, ఆగస్టు 5, డీపీలోకి వస్తా, రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తానంటున్నారు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ . ఆయన హర్యానా మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలాతో కలిసి చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు.. పొలిటికల్ రీ ఎంట్రీపై మీడియా ప్రతినిధుల అడిగిన ప్రశ్నలకు గల్లా జయదేవ్ స్పందించారు. ' దేవుడి అనుగ్రహం, నా అవసరం ఉంటే మళ్లీ రాజకీయాల్లోకి వస్తా.. పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను. రాజ్యసభ ఎంపీగా వస్తాను. నేను ప్రజా సేవకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాను.. కానీ సరైన సమయం వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ నిర్ణయాలు తీసుకుంటాను' అని తేల్చి చెప్పారు.రాష్ట్ర విభజన తర్వాత గల్లా జయదేవ్ తన తల్లి, మాజీ మంత్రి గల్లా అరుణకుమారితో కలిసి టీడీపీలో చేరారు. గల్లా జయదేవ్ 2014 ఎన్నికల్లో గుంటూరు ఎంపీగా టీడీపీ తరపున పోటీచేసి విజం సాధించారు. గల్లా అరుణకుమారి చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. గల్లా జయదేవ్ పార్లమెంట్ వేదికగా చేసిన ప్రసంగాలకు ప్రశంసలు వచ్చాయి. జయదేవ్ 2019 ఎన్నికల్లో గుంటూరు నుంచి ఎంపీగా పోటీచేసి మరోసారి విజయం సాధించారు. అయితే ఆయన అనూహ్యంగా 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఆయన తన వ్యాపారాల్లో బిజీ అయ్యారు. గల్లా జయదేవ్ స్థానంలో పెమ్మసాని చంద్రశేఖర్ టీడీపీ తరపున గుంటూరు ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు.. ఏకంగా కేంద్రమంత్రి అయ్యారు. జయదేవ్ రాజకీయాల్లో కొనసాగి ఉంటే కచ్చితంగా కేంద్రమంత్రి అయ్యేవారనే టాక్ నడిచింది.

జగన్ మందలించాల్సిందిపోయి ఇలా చేస్తే ఎలా.. చంద్రబాబుజయదేవ్ తండ్రి గల్లా రామచంద్రనాయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త.. వారు అమర రాజా గ్రూప్‌ను నడిపిస్తున్నారు. జయదేవ్ తల్లి అరుణ కుమారి గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు.. మంత్రి పదవులు చేపట్టారు. గల్లా జయదేవ్ సతీమణి పద్మిని ప్రముఖ నటుడు సూపర్‌స్టార్ కృష్ణ కుమార్తె.. సూపర్ స్టార్ మహేశ్ బాబు జయదేవ్‌కు బావమరిది అవుతారు. అంతేకాదు జయదేవ్ కుమారుడు అశోక్ కూడా ఒకటి, రెండు సినిమాలు తీశారు.

# ఉక్కు...ఎవరి హక్కు...

విశాఖపట్టణం, ఆగస్టు 5, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు సంబంధించి అదే అస్పష్టత కొనసాగుతోంది. ఒకవైపు ప్రైవేటీకరణ చేయమని చెబుతూనే.. పెట్టుబడులు ఉపసంహరించుకుంటామనే సంకేతాలు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఒకవైపు విశాఖ స్టీల్ ఉత్పత్తి పెంచేందుకు గాను భారీగా ఆర్థిక సాయం ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. దీంతో ప్రైవేటీకరణ ఉండదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ చట్టసభల్లో మాత్రం ప్రైవేటీకరణ తప్ప మరో గత్యంతరం లేదన్నట్లు మాట్లాడుతోంది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో విలీనం కూడా అసాధ్యమని చెబుతోంది. ఒకవైపు రాష్ట్రానికి వస్తున్న కేంద్ర ప్రతినిధులు ప్రైవేటీకరణ ఉండదని చెబుతున్నారు. పార్లమెంటుకు వచ్చేసరికి భిన్న ప్రకటనలు చేస్తున్నారు. దీంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మికులు. అయితే కేంద్ర ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తుండడం ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోంది. ఏదైనా నిర్ణయం కరెక్ట్ గా ఉండాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.అయితే తాజాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశానికి సంబంధించి.. తాము వెనక్కి తగ్గే యోచనలో లేమని విషయాన్ని స్పష్టం చేసింది కేంద్రం. 100% పెట్టుబడుల ఉపసంహరణ ఉంటుందన్న క్యాబినెట్నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి వెల్లడించింది. ఏపీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నలకు గాను కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.' విశాఖ స్టీల్ ప్లాంట్లో 100% పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేసే ప్రతిపాదన లేదు. ఇప్పటివరకు ప్లాంట్లో 1017 మంది ఉద్యోగులు టిఆర్ఎస్ కు దరఖాస్తు చేశారు. అదే సమయంలో కేంద్రం అందించే 11 వేల కోట్ల సాయానికి సంబంధించి ఇప్పటివరకు రూ.984 కోట్లు విడుదల చేసినట్లు కూడా మంత్రి తెలిపారు. ఒకవైపు సెయిల్ లో విలీనం లేదని చెబుతున్నారు. పెట్టుబడుల ఉపసంహరణ తప్పదని తేల్చేశారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. కేంద్రం నుంచి అనేక రకాల ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ప్రైవేటీకరణ అంశం బయటకు వచ్చిన నాటి నుంచి కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఉత్తరాంధ్ర ప్రజల నుంచి కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం అయింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లోవిలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్రం లీకులు ఇచ్చింది. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ మనుగడ సాధించాలంటే సెయిల్ లో విలీనం చేస్తే మంచిదనే ఆలోచనకు వచ్చింది. అయితే అటువంటి ప్రక్రియ ఏమీ జరగలేదు. 11 వేల కోట్ల రూపాయలకు పైగా సాయం ప్రకటించినా.. ఇప్పటివరకు 1000 కోట్లు కూడా మంజూరు చేయలేదు. మరోవైపు విశాఖ స్టీల్ నష్టాల బారి నుంచి బయటపడేందుకు స్టీల్ ప్లాంట్ కు చెందిన 1500 నుంచి 2000 ఎకరాల భూములను ఎన్ ఎం డి సి కి విక్రయించే ప్రతిపాదనలు, బ్యాంకు రుణాల వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలని గతంలో నిర్ణయించగా.. అప్పటినుంచి ఇప్పటివరకు ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో వైసీపీ సభ్యులు ప్రశ్నించడం.. సంబంధిత మంత్రి సమాధానాలు ఇవ్వడం చూస్తుంటే మాత్రం.. పలు అనుమానాలకు తావిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఎల్ బీ నగర్ దగ్గర డబుల్ డెక్కర్ రోడ్డు

హైదరాబాద్, ఆగస్టు 5, హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోంది. ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ 5.5 కిలోమీటర్ల మేర 8వరుసలతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు రూ.650 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా...! ఈ రోడ్డు నిర్మాణం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నాగ్‌పూర్‌లో నిర్మించిన డబుల్ డెక్కర్ కారిడార్ నమూనాలోనే ఇక్కడ కూడా నిర్మించాలని భావిస్తున్నారు. ఎల్‌బీనగర్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించారు. విజయవాడ- హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఏ స్థాయిలో రద్దీ ఉంటుందో అందరికీ అనుభవమే. ఎల్బీనగర్ దగ్గర అవుటర్ వరకూ రోడ్డు విపరీతంగా రద్దీ ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఆ రోడ్లను వెడల్పు చేసినప్పటికీ రద్దీ ఏమాత్రం తగ్గడం లేదు. జాతీయ రహదారిపై నుంచి వచ్చే వాహనాలకు లోకల్ ట్రాఫిక్ కలవడంతో చాలా ఎక్కువ రద్దీగా ఉంటోంది. అందుకే వాహనాలు నేరుగా ఎల్బీనగర్‌కు చేరుకునేలా..ఇటు నుంచి కకూడ అంతరాయం లేకుండా వెళ్లేలా పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని అనుకుంటున్నారు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న మెట్రో లైన్‌ను హయత్‌నగర్ వరకూ విస్తరించాలని ఇంతకు ముందే నిర్ణయించారు. ఇప్పుడు చేపట్టబోయే నిర్మాణం దానిని కూడా దృష్టిలో ఉంచుకుని చేయనున్నారు. ఇందులో కింద సర్వీసు రోడ్డు ఉంటుంది. మధ్యలో 8వరుసల ఫ్లైఓవర్.. దానిపైన మెట్రో మార్గం ఉంటుంది. ఇలా డబల్ డెక్కర్ రోడ్డును 5.5 కిలోమీటర్ల వరకూ నిర్మిస్తారు. ప్రస్తుతం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి విస్తరణ జరుగుతోంది. నగరానికి వెలుపల కొన్ని చోట్ల రోడ్ల విస్తరణ చేపట్టారు. చౌటప్పల్ దగ్గర ఉన్న మల్కాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకూ ఉన్న రోడ్డు ఇరుకుగా ఉండటంతో దానిని విస్తరించడానికి 541కోట్ల వ్యయంతో పనులు చేపట్టారు. రాఖీఖీ లోపల పెద్ద అంబర్‌పేట్ వరకూ రోడ్డు విస్తరణ పూర్తౌంది.

# ప్రైవేట్ సైన్యం మధ్యలో జగన్




నెల్లూరు, ఆగస్టు 5, జన్మోహన్ రెడ్డి భద్రతపై కీలక నిర్ణయం తీసుకున్నారా? ప్రైవేటు టీం తో సెక్యూరిటీ నియామకం జరిగిందా? ఓ 40 మంది టీం ఇకనుంచి భద్రత కల్పించనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పరంగా సరైన భద్రత కల్పించడం లేదు. దీనిపై జగన్మోహన్ రెడ్డి న్యాయ పోరాటం చేస్తున్నారు కూడా. అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆర్మీలో రిటైర్ అయిన వారితో కూడిన బృందాన్ని భద్రత కోసం వినియోగించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఓ 40 మందిని ఎంపిక చేస్తారని.. ఈనెల 6న కర్నూలు జిల్లా డోన్ టూర్ లో వారు విధుల్లో చేరనున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జగన్ భద్రత కోసం వేలాది మంది పోలీసులను వినియోగించుకునే వారన్న విమర్శ ఉంది. జగన్ జిల్లాల పర్యటనకు వెళ్ళినప్పుడు కూడా పోలీసులు భారీగా మోహరించేవారు. అప్పట్లో పోలీస్ సేవలను దుర్వినియోగం చేశారన్న విమర్శలను జగన్మోహన్ రెడ్డి మూటగట్టుకున్నారు. అయితే ఏపీలో అధికారం కోల్పోయేసరికి జగన్మోహన్ రెడ్డికి భద్రత తగ్గించింది ఏపీ ప్రభుత్వం. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో.. ఓ సామాన్య ఎమ్మెల్యే గానే ఆయనకు రక్షణ ఉంది. అయితే ఓ మాజీ ముఖ్యమంత్రిగా, ఒక పార్టీ అధినేతగా సరైన భద్రత కల్పిస్తూ వస్తున్నారు. అయితే ఈ భద్రత తనకు ఎంత మాత్రం చాలడం లేదని.. పైగా జిల్లాల పర్యటనలో అపశృతుల చోటు చేసుకున్న దృష్ట్యా భద్రత పెంచాలని జగన్మోహన్ రెడ్డి కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తున్నారు. అయితే నిబంధనల మేరకు తాము భద్రత కల్పిస్తున్నామని.. జగన్మోహన్ రెడ్డి విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.ఇటీవల జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటన సమయంలో అపశృతులు దొర్లుతున్నాయి. పార్టీ శ్రేణులు కాన్వాయ్ పై దూసుకు వస్తున్నారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకే ఆర్మీలో రిటైర్మెంట్ తీసుకున్న మెడికల్లాంటి ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఓ 40 మందితో కూడిన బృందాన్ని జగన్మోహన్ రెడ్డి భద్రతకు నియమించారు. జగన్ జిల్లాల పర్యటన చేసిన సమయంలో రోప్ వేతోపాటు ఇతరత్రా భద్రత కల్పించనుంది ఈ బృందం. ఈనెల 6న డోన్లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు వివాహం జరగనుంది. ఆ కార్యక్రమానికి హాజరుకానున్నారు జగన్మోహన్ రెడ్డి. నాటి నుంచే ఈ ప్రైవేటు సైన్యం జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పించనుంది. త్వరలో జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ఈ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జగన్మోహన్ రెడ్డి భద్రతపై పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో సీనియర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఈ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

# స్త్రీ శక్తికి అంతా సిద్ధం

ఏలూరు, ఆగస్టు 5, గస్టు 15 నుంచి మహిళలకు ఓ చక్కని స్వేచ్ఛ దక్కబోతోంది. పొద్దున్న బయటకి వస్తే.. బస్సు ఎక్కాలనిపిస్తే.. టికెట్ విషయంలో ఆలోచించాల్సిన పనిలేదు. ఎందుకంటే ఆ రోజు నుంచి ఏపీలో అమలు కానున్నది.. మహిళల ఉచిత బస్సు పథకం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఇది ఒకటి. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు నిజమైన ప్రయాణ స్వాతంత్ర్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. టికెట్ లేదు! ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించాలన్నా టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూరి సన్నాహాలు పూర్తిచేసింది. మొదటి విడతగా 6,700 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటిలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి తరగతులు ఉన్నాయి. అంటే ఒకే రూల్.. ఈ కేటగిరీలో ఉన్న బస్సుల్లో ప్రయాణించండి, టికెట్ అడగరు! ప్రతి రూపాయి ప్రజలకే? ఖర్చు ఏటా రూ.1,950 కోట్లు ఉచిత ప్రయాణం అంటే ఖర్చు లేనట్టు కాదు. ప్రభుత్వం మాత్రం బడ్జెట్ మీద భారీ భారం వేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఏటా రూ.1,950 కోట్లు ఖర్చు చేస్తూ.. రాష్ట్రంలోని మహిళల ప్రయాణ భద్రత, ఆర్థిక స్వేచ్ఛ కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఇది ఓ పెట్టుబడి లాంటిది.. మహిళల అభివృద్ధిలో పెట్టే పెట్టుబడి! ముగ్గురు మంత్రుల అధ్యయన యాత్ర ముగ్గురు మంత్రులతో కలిసి మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకి వెళ్లారు. అక్కడ ఉచిత బస్సు పథకం ఎలా అమలవుతోంది? ప్రజలకు ఏమవుతుంది? ప్రభుత్వం ఎలా నడుపుతోంది? అన్నీ తెలుసుకున్నారు. ఆ అనుభవాన్ని మిక్స్ చేసి, ఏపీలో మరింత మెరుగ్గా అమలు చేయాలన్న లక్ష్యంతో పథకాన్ని రూపొందించారు. బస్టాండ్లు కూడా కొత్తగా మారనున్నాయి బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇస్తున్నామంటే.. బస్టాండ్లు అలాగే వదిలేస్తారా? ఖచ్చితంగా కాదు అంటోంది ప్రభుత్వం. బస్టాప్‌లు, బస్టాండ్లలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కుర్చీలు, ఫ్యాన్‌లు, పెయింటింగ్స్, మరమ్మతులు.. అన్నీ బస్టాండ్‌లో కనిపించేలా మార్పులు తెస్తున్నారు. ప్రయాణం సులభంగా ఉండాలి, తలుపు వద్దే ఆగిపోయే భయం లేకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఆలోచన. ఉచిత ప్రయాణం ఇవ్వడమే కాదు.. భవిష్యత్ దృష్టితో ఎలక్ట్రిక్ బస్సులనుఆర్టీసీలో చేర్చనున్నారు. దీని వల్ల పర్యావరణంపై ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు, నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. దీంతో ఎక్కువ బస్సులు, ఎక్కువ సర్వీసులు ఇవ్వడానికీ అవకాశం ఉంటుంది. మహిళలకు ప్రయాణ సౌలభ్యం, రాష్ట్రానికి గ్రీన్ ఫ్యూచర్. త్రిసభ్య కమిటీ నిర్ణయం.. ఈ పథకం అమలు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ అన్ని అంశాలు సమీక్షించి నిర్ణయం తీసుకుంది. ఇక ఆసక్తికర విషయం ఏంటంటే.. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉన్న ఉచిత బస్సు పథకాలను ఆధారంగా తీసుకుని, మరింత సమగ్రంగా ఏపీలో అమలు చేయనున్నారు. అక్కడ కనిపించిన లోపాలను ఇక్కడ రాకుండా చూసే విధంగా ఏర్పాట్లు చేశారు. మహిళలకు ఇది ఓ ప్రయాణం కాదు? మార్పు ప్రారంభం! ఉచిత బస్సు పథకం అంటే కేవలం ప్రయాణానికి ఓ సదుపాయం మాత్రమే కాదు. ఇది మహిళల కోసం అందించబోయే స్వేచ్ఛ, భద్రత, అభివృద్ధికి దారి తీసే మార్గం. ఉద్యోగం కోసం బయటికి వెళ్ళే అమ్మాయికి, డిగ్రీకి కాలేజీకి వెళ్ళే విద్యార్థినికి, మార్కెట్‌కి వెళ్ళే మహిళలకు ప్రతి ఒక్కరికీ ఇది చక్కని అవకాశంగా మారనుంది. ఫైనల్ మెసేజ్.. టికెట్ లేకపోయినా హక్కు ఉంది! ఈ ఆగస్టు 15వ తేదీ నుంచి బస్సు ఎక్కేటప్పుడు మీ చేతిలో టికెట్ లేకపోయినా గుండెల్లో ఓ గర్వం ఉంటుంది. అది హక్కుగా వచ్చిన ప్రయాణ స్వేచ్ఛ గర్వం. ఇక ఏపీలో మహిళలకు బస్సు టికెట్ తీసుకోవాల్సిన రోజులు పోయాయి. ప్రయాణానికి రెడీ అయితే చాలు.. ప్రభుత్వం టికెట్ తానుగా వేస్తోంది!

# సామర్లకోట ట్రిపుల్ మర్డర్ కేసుని ఛేధించిన పోలీసులు





సామర్లకోటలో జరిగిన తల్లి, ఇద్దరు కూతుర్ల హత్య కేసును పోలీసులు ఛేదించారు. వాళ్లను చంపింది సురేష్ అనే వ్యక్తి అని నిర్ధారించారు. నిందితుడు సురేష్ని పాలకొల్లులో అదుపులోకి తీసుకున్నారు. సురేష్తో మృతురాలి మాధవికి వివాహేతర సంబంధం ఉందని వెల్లడించారు. ఈ మధ్య.. మాధురి, సురేష్ మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సురేష్ కోపంతో మాధురి, పుష్ప, జెస్సీలని సురేష్ హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు.

# ట్రంప్ తెంపరితనం...



ట్రంప్ నాలుక ఎప్పుడు మడతెట్టేస్తాడో ఎవరికీ తెలియదు.. ఏం మాట్లాడుతాడో అర్థం కాదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అమెరికా తప్ప ఇతర ఏ దేశంపైన అయినా తన నోటిదూల వ్యక్తం చేస్తుంటాడు. తాజాగా భారత్ పైనే అదే అసహనాన్ని వెళ్లగక్కాడు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేరుపొందిన భారతదేశాన్ని "డెడ్ ఎకానమీ" అని ఆయన వ్యాఖ్యానించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. ఈనేపథ్యంలో అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.భారత్, అమెరికా మధ్య సంబంధాలు చారిత్రకంగా సమతుల్యంగా సాగుతున్నప్పటికీ, ఇటీవలి కాలంలో డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా, భారత్‌పై కోపంతో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. భారత్ ఆర్థిక వృద్ధి, విదేశాంగ విధానం, వాణిజ్య ఒప్పందాలపై స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలు ఈ ఉద్రిక్తతకు కారణాలుగా కనిపిస్తున్నాయి.అమెరికా డెయిరీ ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేయడానికి నిరాకరించడం ట్రంప్ కోపానికి ఒక ముఖ్య కారణం. చైనా అమెరికా డెయిరీ ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడంతో, భారత్‌ను కొత్త మార్కెట్‌గా చూసిన అమెరికా, ఈ విషయంలో నిరాశకు గురైంది. అమెరికాలో పశువులకు మాంసాహార ఆహారం ఇవ్వడం వల్ల ఉత్పత్తి అయ్యే పాల ఉత్పత్తులు భారత సాంస్కృతిక, ఆహార ఆచారాలకు అనుగుణంగా లేకపోవడంతో ప్రధాని మోదీ ఈ ఒప్పందాన్ని తిరస్కరించారు. ట్రంప్ దీనిని అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు అడ్డంకిగా భావించారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం అమెరికాకు మరో కీలక సమస్యగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆర్థికంగా మద్దతు ఇస్తున్న దేశంగా భారత్‌ను అమెరికా దృష్టిలో ఉంచింది. ఈ యుద్ధం ఆగితే ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలను స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ ఆలోచనకు భారత్ అడ్డంకిగా కనిపిస్తోంది. భారత్ యొక్క ఈ విదేశాంగ విధానం, తన శక్తి అవసరాలను స్వతంత్రంగా నిర్వహించుకునే ప్రయత్నంగా ఉన్నప్పటికీ, అమెరికా దీనిని తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలకు వ్యతిరేకంగా భావిస్తోంది.పాకిస్తాన్‌లోని అణ్వాయుధాలపై అమెరికా పెట్టిన నియంత్రణ ఆపరేషన్ సిందూర్ ద్వారా బహిర్గతమవడం అమెరికాకు, ముఖ్యంగా ట్రంప్‌కు తీవ్ర ఆఘాతం కలిగించింది. ఈ ఆపరేషన్ ద్వారా అమెరికా రహస్య ఎజెండా బయటపడడంతో, భారత్ దాని విదేశాంగ విధానంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఈ సంఘటన భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో అమెరికా పాత్రను ప్రశ్నార్థకం చేసింది, ఫలితంగా ట్రంప్ భారత్‌పై కోపాన్ని మరింత పెంచింది.భారత్?పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపివేయడంలో తామే కీలక పాత్ర పోషించామని ట్రంప్ పదే పదే చెప్పుకుంటున్నారు. భారత్ ప్రధాని మోదీ ఈ విషయంలో మూడో దేశం జోక్యం లేదని పార్లమెంటులో స్పష్టం చేశారు. ఈ ప్రకటన ట్రంప్ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసింది. భారత్ ఈ స్వతంత్ర ధోరణి, అమెరికా ఆధిపత్య ఆలోచనలకు వ్యతిరేకంగా ఉండటం ట్రంప్ కోపానికి మరో కారణంగా మారింది.అమెరికా వాణిజ్య ఒప్పందాల్లో తన షరతులను రుద్దేందుకు ప్రయత్నించినప్పటికీ, భారత్ తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడంలో దృఢంగా ఉంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ భారత ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ విధించారు. అయితే, భారత్ ఈ ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పరస్పర ప్రయోజనాల ఆధారంగా మాత్రమే ఒప్పందాలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ ధోరణి ట్రంప్‌కు మరింత కోపం తెప్పించింది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.

# సింధూ జలాలపై విద్యుత్ ప్రాజెక్టులు

శ్రీనగర్, ఆగస్టు 5, (న్యూస్ పల్స్) జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రీకులపై ఏప్రిల్ 22న ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. 26 మందిని హతమార్చారు. ఈ ఘనతో భారత్‌తోపాటు యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. అయితే ఈ దాడిని నిరసగా మోదీ భారత్?పాక్ మధ్య ఉన్న సిందూ జలాల ఒప్పందాన్ని హెల్డ్‌లో పెట్టింది. ఆ తర్వాత నుంచి మోదీ పాకిస్తాన్‌ను ఓ ఆటాడుకుంటున్నారు. మోదీ తీసుకున్న తాజా నిర్ణయం అంతర్జాతీయ రాజకీయాల్లోనూ, దేశీయ శక్తి అవసరాల్లోనూ కీలకమైనది. సిందూ జలాల ఒప్పందం ప్రస్తుతం స్తంభించిన నేపథ్యంలో, భారత్‌కు కేటాయించిన 20 శాతం జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు చినాబ్ నదిపై సబల్‌పూర్ జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ నిర్ణయం ద్వారా భారత్ శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాక, పాకిస్తాన్‌తో జలవివాదాల్లో వ్యూహాత్మక ఆధిక్యత సాధించాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు1960లో భారత్, పాకిస్తాన్ మధ్య కుదిరిన సిందూ జలాల ఒప్పందం ప్రకారం, సిందూ నది, దాని ఉపనదులైన రావి, బియాస్, సట్లెజ్, చినాబ్, ఝీలం, ఇండస్ నదుల జలాలను ఇరు దేశాలు పంచుకోవాలి. ఈ ఒప్పందంలో చినాబ్ నది జలాల్లో భారత్‌కు 20 శాతం, పాకిస్తాన్‌కు 80 శాతం వాటా కేటాయించబడింది. అయితే, ఒప్పందంలోని క్లాజ్?6 ప్రకారం, భారత్‌లో ప్రవహించే ఈ నదుల్లో పూడిక తీసినా, జలవిద్యుత్ కేంద్రాలు నిర్మించినా పాకిస్తాన్ అనుమతి తప్పనిసరి. ఈ నిబంధన భారత్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ప్రస్తుతం ఒప్పందం స్తంభించిన నేపథ్యంలో, పాకిస్తాన్ జలవనరుల వినియోగంపై అడ్డంకులు సృష్టిస్తోందని భారత్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో అవసరమైనప్పుడు నీరు విడుదల చేయకపోవడం, అనవసర సమయంలో వరదలను సృష్టించడం వంటి చర్యలతో భారత్ ఇప్పుడు పాకిస్తాన్‌పై వ్యూహాత్మకంగా ఒత్తిడి తెస్తోంది. ఈ పరిస్థితుల్లో మోదీ ప్రభుత్వం సిందూ జలాలను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా అడుగులు వేస్తోందిచినాబ్ నదిపై సబల్‌పూర్‌లో జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం కోసం మోదీ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు, సిందూ నదీ వ్యవస్థలో మొత్తం ఆరు జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించబడింది. ఈ కేంద్రాలు సమిష్టిగా 5,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఈ చర్య భారత్క్ శక్తి అవసరాలను తీర్చడమే కాక, పాకిస్తాన్‌పై జలవనరుల వినియోగంలో వ్యూహాత్మక ఆధిపత్యాన్ని స్థాపించే దిశగా ఒక ముందడుగు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా భారత్‌కు కేటాయించిన 20 శాతం జలాలను పూర్తిగా వినియోగించుకోవడంతోపాటు, జమ్మూ కశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరాను మెరుగుపరచవచ్చు. అదే సమయంలో, ఈ ప్రాజెక్టులు పర్యావరణ అనుకూల శక్తి ఉత్పత్తికి దోహదపడతాయి, ఇది భారత్ యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది.ప్రస్తుతం సిందూ జలాల ఒప్పందం హోల్డ్‌లో ఉన్న నేపథ్యంలో, మోదీ ప్రభుత్వం వేగవంతమైన చర్యలతో పాకిస్తాన్‌తో చర్చలు పునరుద్ధరించే నాటికి జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ వ్యూహం ద్వారా భారత్ తన హక్కులను సమర్థవంతంగా వినియోగించుకోవడమే కాక, పాకిస్తాన్‌తో భవిష్యత్ చర్చల్లో బలమైన స్థానాన్ని సంపాదించవచ్చు. అంతర్జాతీయ రాజకీయాల్లో ట్రంప్ నిర్ణయాలు, సుంకాలు, పార్లమెంటు చర్చలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్న వేళ, మోదీ మాత్రం సిందూ జలాలపై దృష్టి కేంద్రీకరించారు. ఈ నిర్ణయం దేశ శక్తి భద్రత, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాల్లో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది.

## ఢిల్లీకి బయలుదేరిన మంత్రులు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ ఢిల్లీలో చేపట్టిన మూడు రోజుల కార్యాచరణలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల నేతలు శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీ బయలుదేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా రాహుల్ గాంధీ గారి వాగ్దానం మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటి సర్వే జరిపి ఎస్సీ ఎస్టీ బీసీల లెక్కలు తీసి సబ్ కమిటీ, కేబినెట్,శాసన సభ ఆమోదం తెలిపి గవర్నర్ ద్వారా రాష్ట్రపతి గారికి బిల్లును పంపించడం జరిగిందని అన్నారు.శాసన సభ మద్దతు ఇచ్చిన భారతీయ జనతా పార్టీ ఢిల్లీకి వెళ్లిన తర్వాత ముస్లింల పేరు మీద బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.. తెలంగాణలో ఉన్న ప్రతి రాజకీయ పార్టీ నాయకులు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని ఆకాంక్షతో సామాజిక న్యాయం కోరుకునే ప్రతి వ్యక్తి ఈ మూడు రోజుల పాటు ఢిల్లీ వచ్చి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిందే.

# సంబరాలు చేసుకుంటూ ఎంప్లాయిస్ మైంటెన్స్ బిల్డింగ్ లోకి



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాబలం)** ఖమ్మం టీఎన్జీవోస్ ఇరిగేషన్ ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఎంప్లాయిస్ బిల్డింగ్ లోకి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అధికారికంగా ఈరోజు ప్రవేశించీ ఆఫీస్ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి ఈశ్వర్ బహదూర్ పబ్లిసిటీ సెక్రెటరీ సురేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి వాసుదేవరాజు జిల్లా ఉపాధ్యక్షులు షర్టు వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి నరసింహా రావు కల్లూరు డివిజన్ అధ్యక్షులు పెద్ద వెంకటేశ్వర్లు సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు వీరయ్య పాలేరు డివిజన్ టు అధ్యక్షులు జి రవికుమార్ పాలేరు డివిజన్ బాధ్యులు మల్లారెడ్డి మధిర డివిజన్ బాధ్యులు భాష వెంకటేశ్వర్లు రూరల్ బాధ్యులు రవికిరణ్ ఉపేందర్ తదితర జిల్లాకు చెందిన నాయకులు అందరూ బిల్డింగ్ యొక్క తాళాలు తీసి సంబరాలు చేసుకుంటూ అధికారికంగా అధ్యక్షులు మరియు కార్యదర్శి ని వారి

# భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలి

## సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని ఖండిస్తున్నాం
## గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టొద్దు
## బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్




**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాబలం)** ఖమ్మం ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్ , ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు మరికొంతమంది కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాన్ని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ పేర్కొన్నారు . ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు . రాష్ట్రంలో మరోసారి గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి వైరాన్ని పెంచే విధంగా పాలకులు చేస్తున్నారని విమర్శించారు . సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలన్నారు . జిల్లాలోని మంత్రులకు, ముఖ్యమంత్రికి , రాజకీయ గురువు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలియకుండా తెల్లం వెంకట్రావ్ పిటిషన్ వేయగలడా అని ప్రశ్నించారు . దీనిపై ప్రభుత్వం స్పందించి వెంకట్రావ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . అధికారంలోకి రావడానికి బంజారాల మద్దతు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత వారిని విస్మరిస్తోందన్నారు . బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుండా నామమాత్రపు పదవులిచ్చి అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు . లగచర్ల ఘటనను మనసులో పెట్టుకుని రేవంత్‌రెడ్డి కావాలనే లంబాడీలపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు . వెంటనే తెల్లం వెంకట్రావ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో బంజారా సీనియర్ నాయకులు బాణోత్ కిషన్ నాయక్ , అడ్వకేట్ జెఏసి నాయకులు ధరావత్ వీరన్న నాయక్ , ధరావత్ ప్రసాద్ నాయక్ , జర్పుల బాలకృష్ణ నాయక్ , బాణోత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమాలకు నిలయమైన ఎన్ జి వో సంస్థ పై చర్యలు తీస్కోండి

## ఫోర్జరి సంతకాలతో బ్యాంక్ అక్కౌంట్ ఓపెన్ చేసినా చర్యలు నీల్
## అన్యాయాన్ని ప్రశ్నిస్తే వేధింపులకు గురిచేస్తున్న డిపిఎం
## ఉద్యోగాలను తీపిస్తామని బేదిరిస్తున్న డిపిఎం
## ది గాడ్ థేరిస్సా సంస్థపై ధ్వజమెత్తిన సభ్యులు




**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పరిధిలో పనిచేసే ది గాడ్ థేరిసా మహిళా మండలి నడిపించే రెండు ప్రాజెక్టులు అక్రమల పుట్టగా ఆ సంస్థ సభ్యులైన ఆవుల నాగరాణి, కె ఉమా,పద్మ లు ఆరోపించారు.మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుత్తూ2005 నుండి తాము ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అవమానాలు భరించి కమ్యూనిటీ అభివృద్ధి కోసం ది గాడ్ థెరిసా మహిళా మండలి ఏర్పాటు చేసుకున్నామని. చాలా కార్యక్రమాలు చేపట్టామని దానిలో భాగంగా జిల్లాలోని హెచ్ఐవి , ఎయిడ్స్ నివారణ కొరకు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో ఇల్లందు , మణుగూరు ఏరియాల్లో హై రిస్క్ గ్రూపులు హెచ్ఐవి ని తగ్గించడానికి రెండు ప్రాజెక్టులు వచ్చాయని , అయితే ఈ సంస్థ పి డి , మేనేజర్ ఇద్దరూ కలిసిఅనేక అవకతవకలకు పాల్పడుత్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని వారు ఆరోపించారు. సెక్స్ వర్కర్ల కు సేవలు చేసేందుకు ఈ ప్రాజెక్టు మంజూరైందని అయితే సెక్స్ వర్కర్లు కాని వారి పేర్లను,బినామి పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించి దాదాపు 3వేల మంది ఉన్నారని తప్పుడు లేక్కలు చూపిస్తూ టి శాక్ నుంచి నిధులను పొందుతున్నారని వారు తెలిపారు.ఏటా రూ.25లక్షల నుంచి రూ.40లక్షల వరకు నిధులు వస్తాయని అయితే తప్పుడు నివేధికలు,తప్పుడు లేక్కలు చూపించి నిదులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.ఈ సంస్థలో ఉద్యోగులు పనిచేయకున్నా పని చేస్తున్నట్లు బినామి పేర్లతో జీతాలను డ్రా చేస్తున్నారని వారు పేర్కొన్నారు.ఈ సంస్థ పి డి ఇల్లెందు ప్రాజెక్టులో దిగాడ్ థేరిసా సంస్థకు గాని,బోర్డుకు గాని ఏమాత్రం సంబంధం లేని ఫణీశ్రీ అనే మహిళను సంస్థ కోశాధికారిగా చూపించి ఆమెకే తెలియకుండా ఆమె పేరుతో ఇల్లెందు యూనియన్ బ్యాంక్ లో బినామి అక్కౌంట్ ఓపెన్ చేశారని దీనిపై తాము నిలదీస్తే తప్పు జరిగినట్లు ఫణి శ్రీ సంతకాలను ఫోర్జరీ చేయడం నా తప్పు అని కతీజా బేగం స్వయంగా అంగీకరిస్తూ సంస్థకు రాతపూర్వకంగా తెలియజేసిందన్నారు.అసలు బోర్డులో నమోదు కాని బోర్డులో లేని ఫిణి శ్రీని ఈ సంస్థకు కోశాధికారిగా ఎప్పుడు ఎన్నిక అయ్యిందో తెలియజేయాలని వారు కోరారు. ఫణి శ్రీ కూడా తన సంతకాలను ఫోర్జరి చేశారని యూనియన్ బ్యాంక్ కు ఫిర్యాదు కూడా చేశారని వారు అన్నారు. ఫోర్జరి సంతకాలపై తాము ఇల్లెందు,ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎఫ్ ఐ ఆర్ కూడా జారీ అయ్యిందని ,ఫోర్జరి సంతకాలు,అక్రమాల నేపధ్యంలో ఇల్లెందు,మణుగూర్ బ్రాంచ్ లోని సదరు సంస్థ యూనియన్ బ్యాంక్ అక్కౌంట్లను బ్లాక్ చేశారని వారు వివరించారు

ఈ సంస్థ ఏర్పాటు అయ్యి 15ఏళ్ళు దాటినా మహాజన సభలు నిర్వహించకుండా అప్పటి నుంచి కతీజా భేగమే అధ్యక్షురాలుగా కొనసాగుతుందని,బోర్డు మెంబర్ ఒక్కరు చనిపోయి మూడే ళ్ళ కావోస్తున్నా ఇప్పటి వరకు ఆమె స్దానంలో ఎవ్వరిని ఎంపిక చేయలేదన్నారు.తాము ఈ ప్రాజెక్టులోజరుగుతున్న అక్రమాలు,అవినీతి,మోసాలపై తాము ఖమ్మం,భద్రాద్రి జిల్లా కలెక్టర్ల కు ఫిర్యాదు చేయగా విచారణ ఆయా సంస్థ నిర్వహించే ప్రాజెక్టులోవిచారణ జరిపించాల్సిందిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టి –శాక్ పి డికి లేఖ కూడా రాశారన్నారు. విచారణ అనంతరం దీ గాడ్ థేరిసా మహిళా మండలి నిర్వహించే సంస్థకు టి శాక్ నుంచి మంజూరు అయ్యే నిధుల విడుదలను,కిట్ల సరఫరాను నిలిపివేశారని ఈ విషయాన్ని స్వయంగా టి –శాక్ పి. డి పత్రికాముఖంగా ప్రకటించారని వారు గుర్తు చేశారు. స్వచ్ఛంధ సేవా సంస్థల పనితీరును పర్యవేక్షించాల్సిన ఖమ్మం డిపిఎం అవినీతికికొమ్ముకాస్తూ అక్రమాలకు పాల్పడ్డ సంస్ధను వెనుకేసుకోస్తున్నాడని వారు ఆరోపించారు.ఇదేమని ప్రశ్నిస్తే మముల్ని అశ్లీల పదాలతో దూషిస్తూన్నారని తాము చేసుకున్న ఉద్యోగాలను తీపిస్తామని బెదిరిస్తూ ,తాము పనిచేసే సంస్థ ని ఇబ్బంది పెడుతున్నారని వారు ఆరోపించారు.ఎన్జీవో సంస్థలో పనిచేసే ఎంతోమంది మహిళలను డిపిఎం లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ,జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఎన్ జీవో సంస్థ పరిధిలోపనిచేసే ఒక మహిళా ఉద్యోగిని ఇదే విధంగా వేధిస్తే ఆమె టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు కూడా నమోదు అయ్యిందన్నారు.టి –శాక్ లో ఉండే ఒక అధికారిని,డిపిఎం ని అడ్డం పెట్టుకోని మళ్ళీ ప్రాజెక్టులను తెచ్చుకోవాలని కతీజాబేగం చూస్తున్నారని వారు అన్నారు ఈ విషయం లో డిఏపిసియు ,డిపిఎం అక్రమ ఎన్జీవో కు సహకరిస్తూ కార్యక్రమాలను పక్కదారి పట్టిస్తున్నారని పేర్కోన్నారు.సిబ్బంది నియామకంలో అవకతవకలు చేస్తూ అర్హత లేని వారిని నియమిస్తూ ఇష్టరాజ్యాంగ ప్రవర్తిస్తున్నారని. ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న కమ్యూనిటీ సభ్యులమైన మాపై దౌర్జన్యం చేస్తున్నారని వారు పేర్కోన్నారు ది గాడ్ తెరిసా మహిళా మండలి వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా కమ్యూనిటీ సభ్యులమైన మముల్ని సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటూ హెచ్ఐవి నివారణ కార్యక్రమాలకు అడ్డంకి కలిగిస్తున్నారని, దీనికి డీపీఎం పూర్తిగా సహకరిస్తూ కమ్యూనిటీ సభ్యులను అసభ్యంగా చిత్రీకరిస్తూ ప్రాజెక్టు బడ్జెట్ విషయాలలో వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేర్కోన్నారు .ఈ విలేఖర్ల సమావేశంలో సంస్థ సభ్యులు పద్మ రాణి,రమ,లక్ష్మి,సంజన ,భారతీ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా పోలేరమ్మ గుడి ఉత్సవం

బ్రహ్మం గారి మఠం ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠానికి సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి ఉత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగినది. శ్రీ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి ఉత్సవమునకు తూర్పు జంగాలపల్లి గ్రామ వాస్తవ్యులు హరిలింగం బ్రహ్మయ్య ,వారి ధర్మపత్ని నారాయణమ్మలు ఉభయ దాతలు గానిలిచి ఈ పోలేరమ్మ గుడి ఉత్సవాన్ని నిర్వహించారు. కనుమ పోలేరమ్మ విగ్రహాన్ని పూలమాలలో సన్నిమ్మకాయల దండలతో అలంకరించిన అమ్మవారిని పోలేరమ్మ గుడి ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం దేవాలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య చారితో పాటు పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టులో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుంది – మంత్రి తుమ్మల

## రాష్ట్రానికి కేటాయించిన విధంగా యూరియాను సప్లై చేయాలి – మంత్రి తుమ్మల

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి ఇంకనూ రావాల్సి ఉన్న 2.10 లక్షల మెట్రిక్ టన్నులను కూడా ఆగస్టు మాసంలో సరఫరా చేయాలి – మంత్రి తుమ్మల– కేంద్రమంత్రి జెపి నడ్డా లేఖకు ప్రతిస్పందనగా మంత్రి తుమ్మల లేఖ

రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటుగా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థలైన PPL నుండి 11,000 మెట్రిక్ టన్నులు మరియు MCFL నుండి 7,000 మెట్రిక్‌టన్నులుఆగస్టులోఇవ్వాల్సిఉన్నప్పటికీ, వారుసరఫరాచేయలేమనితెలియజేసినట్టు పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డా గారిని తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పిన %ౖూూ% మరియు MCFL వల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను RFCL ద్వారా భర్తీ చేయాలని మరియు ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని, దాంతో పాటు ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలని లేఖ ద్వారా అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకుకేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# అణ్వాయుధాలు విశ్వశాంతికి విఘాతమా?

రెండవ ప్రపంచ యుద్ధం తుది ఘట్టంలో జపాన్‌కు చెందిన పారిశ్రామిక హిరోషిమా నగరంపై 06 ఆగష్టు 1945 ఉదయం వేళల్లో అమెరికా ప్రయోగించిన “లిటిల్ బాయ్” అనబడే అణు బాంబుతో ఒక్క క్షణంలో ఆ నగరం స్మశానాల దిబ్బగా మారిపోయింది. ఈ విస్ఫోటన విధ్వంసంలో దాదాపు 1,40,000 మంది మరణించగా, అనేకులు గాయపడడం లేదా రేడియోధార్మిక రేడియేషన్ ప్రభావంతో కొన్ని దశాబ్దాల పాటు నరకం అనుభవించారు. ఇదే క్రమంలో 09 ఆగష్టు 1945 రోజున నాగసాకి నగరంపై “ఫ్యాట్ మ్యాన్” అనబడే మరో అణ్వాయుధం విసరడంతో కూడా వేల మంది మరణించడం లేదా గాయపడడం జరిగింది. ఈ రెండు అణ్వాయుధాల ప్రయోగంతో బేషరతుగా జపాన్ ఓటమిని అంగీకరించి 2వ ప్రపంచ యుద్ధం ముగింపు అయ్యింది. ఈ రెండు అణు బాంబుల ధాటికి 2.26 లక్షల వరకు జపనీయులు మరణించగా, 90,000 భవనాలు నేల మట్టం కావడం, అపార ఆస్తి నష్టం నమోదు అయ్యింది. ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత విచారక సంఘటనలకు గుర్తుగా ప్రతి ఏట 06 ఆగష్టు రోజున “హిరోషిమా దినం” పాటించడం జరుగుతున్నది. విశ్వ మానవాళి పౌర యుద్ధాల చరిత్రలో తొలిసారి అణ్వాయుధాలు ప్రయోగించడం, దాని తీవ్ర ప్రభావం ప్రపంచ ప్రజలకు అవగతం కావడం జరిగింది. “మాన్‌హట్టన్ ప్రాజెక్టు”లో భాగంగా వాడిన ‘లిటిల్ బాయ్’ అనబడే యురేనియం గన్–టైప్ అణుబాంబును 06 ఆగష్టు 1945న హిరోషిమాపై వేయడంతో 20,000లకు పైగా సైనికులు, 1,26,000లకు పైగా సాధారణ పౌరులు మరణించారు. బాంబు పేలిన పలు మాసాల తర్వాత అనేక జపనీయులు మరణించడం, లేదా రేడియోధార్మిక విస్ఫోటన వికిరణాలు సోకడంతో పాటు కాలిన బొబ్బలతో అసంఖ్యాకులు దీర్ఘకాలిక సమస్యలతో బాధ పడడం లేదా తుది శ్వాస విడవడం జరిగింది. 09 ఆగష్టు 1945న నాగసాకిపై వేసిన ‘ఫ్యాట్ మ్యాన్’ అనబడే మరో బాంబుతో 80,000 లకు పైగా ప్రజలు మరణించడం, అనేకులు దీర్ఘకాలిక రోగాలతో సతమతం కావడం కొనసాగింది. హిరోషిమా అణు బాంబు విస్ఫోటనంతో 90 శాతం వరకు నగరం తుడిచిపెట్టుకుపోవడం, మాసాల పాటు రేడియేషన్ ప్రభావం లేదా గాయాలతో అనేకులు మరణించడం/రోగాల బారిన పడడం ఒక చీకటి ఘట్టంగా నిలిచి పోయింది. అణు బాంబు విస్ఫోటనంతో థైరాయిడ్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ లాంటి పలు రకాల ఇతర క్యాన్సర్‌లు సోకడం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావడం ఓ చీకటి అధ్యాయంగా నిలుస్తున్నది. గర్భిణి స్త్రీలకు, కడుపులో బిడ్డకు ప్రాణాపాయం కూడా జరుగుతుంది. రేడియేషన్ ప్రభావంతో పిల్లలకు అంగవైకల్యం వంటివి జరగడం కడు విచారకరం. బాంబు పడిన ప్రదేశానికి వందల కిమీ దూరం వరకు గాలి ద్వారా వ్యాపించే విషపూరిత పదార్థాలు చేరడం, నీరు కలుషితం కావడం, ఆహారం విషతుల్యా కావడం, జలచరాలు, పంటలు, భూచరాల శరీరంలోకి కలుషిత పదార్థాలు చేరడం జరిగింది. ప్రపంచ మానవాళి వినాశనానికి కారణంగా నిలుస్తున్న అణ్వాయుధాలు, రసాయన ఆయుధాల వినియోగాన్ని విధిగా నిషేధించడం జరగాలి. అణుశక్తి అపారం. అణుశక్తిని మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి సులభంగా వాడవచ్చు. అణు శక్తిని విద్యుత్తుగా వినియోగించుకోవడం ఓ మంచి మార్గం అని, ఇలాంటి అణు శక్తి మార్పు మానవాళికి వరంగా మారుతుందని మరువరాదు. అణు శక్తిని వినాశనానికి వాడడం వల్ల మానవాళి ఉనికి ప్రమాదంలో పడుతుందని, ఇలాంటి విధ్వంసకర అణు శక్తి శాపంగా మారుతుందని తెలుసుకోవాలి. నేటి ఆధునిక ప్రపంచంలో దాదాపు 12,000 అణ్వాయుధాలు ఉన్నాయని, ఇవి మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అణు నిరాయుధీకరణ, రసాయన ఆయుధాల నిషేధం నేడు తక్షణమే జరగాలి. అణ్వాయుధాలు లేని శాంతియుత ప్రపంచమే మానవాళికి శ్రేయస్సు అని తెలుసుకోవాలి.

# సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలు తొలగించవద్దు

## సీఎం తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం దురదృష్టకరం. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ , మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/** జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలు తొలగించవద్దని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి లు వినతి పత్రం అందజేశారు,సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో 02.06.2015 నాడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు,ఎమ్మెల్యేగా చింత ప్రభాకర్,అప్పటి కలెక్టర్ రాహుల్ బొజ్జా,అప్పటి అందోల్ ఎమ్మెల్యే బాబు మోహన్, అప్పటి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అందరూ కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించరించని మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి అన్నారు,ఈ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని విమర్శించారు,ఇది




కాంగ్రెస్ వారి కుసంస్కారానికి నిదర్శ నం అని పేర్కొన్నారు,2001లో కేసీఆర్ ఉద్యమ ప్రారంభం తర్వాత తెలుగు తల్లి సెంటిమెంట్, ఆంధ్ర పాలకులు ప్రస్తావించేవారు,ఎవరి తల్లి -తెలుగు తల్లి..అంటూ కేసీఆర్ అడిగేవారన్నారు. ఉద్యమ సమయంలో బీఎస్ రాములు తెలంగాణ తల్లికి రూపాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారన్నారు,తెలంగాణ తల్లి విగ్రహాలు తొలగించడాం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బుచ్చిరెడ్డి అన్నారు,మూడు సంవత్సరాల కాలంలో మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమంలో చింత సాయినాథ్, జీవి శ్రీనివాస్, వీరేశం, ముభిన్, విఠల్ తదితరులు ఉన్నారు.



# వేములవాడ కోరుట్ల రోడ్డు 600 మీటర్ల మేర బీటీ రోడ్డు మరమ్మత్తు.

## స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ కోరుట్ల రోడ్డు నందు మరమ్మతుకు గురి అయిన 600 మీటర్ల మేర రోడ్డును వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుంతల రోడ్డు తొలగించి మళ్లీ నూతన బీటీ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

వేములవాడ కోరుట్ల రోడ్డు మరమ్మతు వల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులకు స్పందించిన ఆర్%డ% బి శాఖ అధికారులు చెక్కపల్లి చౌరస్తా (0/4) నుంచి కోరుట్ల బస్ స్టాప్ (1/0)600 మీటర్ల రోడ్డు గుంతలను పూర్తిగా తొలగించి బీటీ రోడ్డు వేసేందుకు చర్యలు చేపట్టారు

# వక్ఫ్ భూములను పరిరక్షించాలి

## ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్ కోశాధికారి నస్రీన్




**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాబలం)** ఖమ్మంలోని వెలుగుమట్ల శివారు గొల్లగూడెం గ్రామ పరిధిలో ఈద్గా ఖబరస్తాన్‌తో పాటు వీటిపక్కనున్న సర్వే నెంబర్ 431, 432 , 425 సర్వే నెంబర్లలోని సుమారు 350 కోట్ల విలువ చేసే వక్ఫ్ భూమిని కొంతమంది ప్రయివేట్ భూమిగా చూపిస్తూ జిల్లా అధికారుల అండతో కాజేస్తున్నారని ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్ , కోశాధికారి నస్రీన్ ఆరోపించారు . ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్తాఫానగర్‌లో సర్వే నెంబర్ 481 , 482 , 483 , 484 , 485 లలో సుమారు 15 ఎకరాల 24 కుంటల భూమి ఉందని , వీటికి సంబంధించిన ముతవల్లీలు , వారి వంశీకులు కలిసి అక్రమంగా అమ్ముకున్నారని తెలిపారు . అలాగే వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం పరిధిలో మొత్తం 72.29 కుంటల భూమి ఉందని అన్నారు . ఈ భూములలో ముస్లింల ప్రార్థనా స్థలం , ఖబరస్తాన్ ఉన్నయని , వీటికి ఎలాంటి నష్టం జరిగినా ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు . వెలుగుమట్ల రెవెన్యూలోని 431 సర్వే నెంబర్ సుమారు 12 ఎకరాల 34 కుంటల భూమి ఉందని , దీనిలో 4 ఎకరాల 11కుంటల భూమిని వక్ఫ్ భూమి కాదని వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ ఆడిటర్ ఎన్‌ఓసి ఆర్డర్ రాసి ఇచ్చారని చెప్పి అమ్మేందుకు ఓ వ్యక్తి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు . వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ కనసైగలతో సర్వే నెంబర్ 425లో ఓ బిల్డర్ భవనాన్ని నిర్మించారని తెలిపారు . ఈ విషయమై కలెక్టర్‌కు మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌కు ఆధారాలు సమర్పించామని అన్నారు వెంటనే ఈ భూమిని ఆక్రమణ దారుల నుండి కాపాడాలని కోరారుఈ సమావేశంలో నసీమా ఆర్సి తరుణం ఫాతిమా రఫియా జరీనా అనీఫా ఆఫ్రిన్ మెహ్రాజ్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నా

# చెరువుల బాధ్యత గ్రామస్థులకే

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి

నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా చెరువులను పరిశీలించారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ అని చెప్పి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పనిచేసే వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు. గ్రౌండ్ లెవెల్ లో మిషన్ కాకతీయ పనులు సక్సెస్ కాలేదు. చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. చెరువులను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తులకు అప్పగిస్తాం. కబ్జాకు గురైన చెరువులను సర్వే చేసి హద్దులను ఫిక్స్ చేయాలని ఆర్డీవోకు ఆదేశం ఇచ్చామని అన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో అవాస్తవాలు నమ్మకండి

## -సెక్రటరీ పై వచ్చిన వ్యాఖ్యలు అవాస్తవం

## -వివరాలు అడిగి తెలుసుకున్న పిడి మాణిక్యం .



**ప్రజబలం కొల్చారం మండలం ఆగస్టు 5** మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని వరిగుంతం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన పిడి మాణిక్యం వరిగుంతం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో వచ్చిన అసత్యాలను ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న పిడి మాణిక్యం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో వచ్చినటువంటి పుకార్లు వరిగుంతం గ్రామ సెక్రెటరీ చేతివాటం అనే విషయం పుకార్లు మాత్రమే అని సెక్రటరీ మేము డబ్బులు ఇవ్వలేదని వరిగుంతం గ్రామ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పిడి మాణిక్యం కు తెలిపారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ఇంటి ప్లానర్ ని మా ఇష్టపూర్వకంగా పిలిపించి ప్లానింగ్ తీసుకుందామని ఈ విషయంలో ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని వరిగుంతం గ్రామ ప్రజలు తెలిపారు పిడి మాణిక్యం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రైవేట్ వ్యక్తులను నమ్మి మోసపోవద్దని ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లు బేస్మెంట్ కట్టడానికి లక్ష రూపాయలు గోడల నిర్మాణానికి లక్ష రూపాయలు స్లాబ్ నిర్మాణానికి లక్ష రూపాయలు పూర్తిగా ఐదు లక్షల రూపాయలు నిర్మాణాన్ని పరిశీలించి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లు వస్తుందని తెలియజేశారు.

# కొల్చారం ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాబలం కొల్చారం మండలం ఆగస్టు 5**మెదక్ జిల్లా కొల్చారం మండలానికి నూతన ఎస్సైగా వచ్చిన మహమ్మద్ మైనుద్దీన్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ మన్నె అనిల్ మన్నె కిష్టయ్య ముత్యంగారి గోవర్ధన్ మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీశైలం వివిధ గ్రామాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఖమ్మం డివిజన్ టీఎస్జీవోస్ ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాబలం)** ఖమ్మం ఇరిగేషన్ ప్రాజెక్టు మెయింటినెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డివిజన్ - 2 నూతన కార్యవర్గ ఎన్నిక జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్లో సిబ్బంది గల నాలుగు సబ్ డివిజన్లో సిబ్బంది ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై చర్చించి నూతన కార్యవర్గాన్ని సభ్యులు అందరూ ఏకా భిప్రాయంతో ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం డివిజన్ - 2 అధ్యక్షులుగా జి. రవీందర్ ఉపాధ్యక్షులుగా ఉమా, ప్రధాన కార్యదర్శిగా ఈ నాగేశ్వరరావు సహాయ కార్యదర్శిగా జమాల్ షరీఫ్, కోశాధికారిగా అజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తమ్మిరెడ్డి, పబ్లిసిటీ సెక్రటరీగా చార్లెస్ జిల్లా కమిటీ సభ్యులుగా పరమయ్య మరియు సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఈశ్వర్ పబ్లిసిటీ సెక్రెటరీ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి వాసు దేవరాజు , ఉపాధ్యక్షులు సటు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నరసింహారావు కలిగోట అర్జున్ గోకినపల్లి వెంకన్న మల్లారెడ్డి,భాష, పెద్ద వెంకటేశ్వర్లు తదితరులు జిల్లా నాయకులు పాల్గొన్నా

# త్వరితగతన నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి

## ఏఎస్పి శేషాద్రిని రెడ్డి



**వేములవాడ ఆగస్టు -05(ప్రజా బలం దినపత్రిక)**వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి మంగళవారం రోజున సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ ల్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరగా పరిష్కరించాలని ప్రస్తుత కేసుల యొక్క పురోగతిపై విశ్లేషణ చేయడంలో దృష్టి సారించాలని. సబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు తరచూ రివ్యూ చేస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి కృషి చేయాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో తరచుగా నేరాలకు పాల్పడే నేరస్తులపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్ పై నిగ కటినతరం చేసి తరచూ తనిఖీ చేస్తూ వారి కదలికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిషేధిత గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని, గ్రామాల్లో పట్టణాల్లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారిస్తూ విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు సందర్శిస్తూ ప్రజలతో సంబంధాలు మెరుగుపలుచుకోవాలని ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ గంజాయి వలన కలుగు అనర్థాలపై చట్టపరమైన అవగాహన కల్పించాలన్నారు.

అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేష్ లు, ఎస్సైలు తదితరులు సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ఎస్సీ బాలుర వసతి గృహం...

ప్రాణం అరచేతిలో పెట్టుకొని కాలం వెళ్లదీస్తూ...
విద్యార్థుల పై ఎందుకు అంత చిన్న చూపు
చదువుకోవాలన్న ఆశ గుండె ధైర్యం అయ్యింది
అద్దె భవనంలో హాస్టల్... విద్యార్థుల అవస్థలు....
పత్రికల్లో కథనాలు వచ్చిన...చలనం లేని అధికారులు.
ప్రజాబలం ప్రత్యేక కథనం









**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ ఏళ్లకెళ్ళు గడిసెర ఎట్టి బతుకులు ఇంతే రా.. ఎవ్వరు ఏలినాగని బతుకుల రూపం ఏమి మారే రా...అని ఓ మహా కవి అన్నారు,ఏది ఊహించి అన్నారో కానీ ఆ కవి మాటలకు అనుగుణంగా ముదిమాణిక్యం ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థుల పరిస్థితి అలాగే ఉంది,దాదాపు 20 సంవత్సరాల క్రితం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మెదక్ జిల్లా పుల్కల్ మండల పరిధిలో గల ముదిమాణిక్యం గ్రామంలో ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఒక అద్దె భవనంలో ప్రారంభించి ఇప్పటివరకు కొనసాగిస్తున్నరు,ప్రస్తుతం పాత భవనం శిథిలావస్థకు చేరుకుంది కురుస్తున్న వర్షాలకు గోడలకు పెచ్చులు ఊడి పోయి చాలా ప్రమాదకరంగా మారింది,ఈ భవన యజమాని దానికి ఎలాంటి మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేయడంతో వసతి పొందుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,గతంలో 75 మంది విద్యార్థులు ఉంటే ఈ భవనంలో ఉండలేక హాస్టల్ నుంచి వెళ్ళిపోయారు,ప్రస్తుతం ఈ హాస్టల్లో 55 మంది విద్యార్థులు,ఉన్నారు వీరికి స్నానం చేయడానికి కాలకృత్యాలు తీర్చుకోవటానికి ఒకటే స్నానపుగది ఉంది,ఉదయం సాయంత్రం విద్యార్థులు కాళ్లు చేతులు కడగటానికి,అన్నం తినడానికి ప్లేటు శుభ్రం చేసుకోవడానికి బయట ఒక నీళ్ల తొట్టిని ఏర్పాటు చేశారు,ఈనీళ్ల తొట్టి ఆరు బయట ఉండడంతో గ్రామ సింహాలు(విధికుక్కలు)కూడా ఈ వసతి గృహం చుట్టూ సంచరిస్తూ వాటిలో నీరు తాగుతూ ఉంటాయి, అలాగే విద్యార్థులు వాటితోనే కాళ్లు చేతులు ప్లేట్లు కడుక్కుంటున్నారు,అక్కడ టాయిలెట్ ఉన్నా, అది కూడా సరిగా లేకపోవడంతో విద్యార్థులు(1,2,కు)వెళ్లాల్సి వస్తే వాటర్ డబ్బాలు తీసుకొని ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి,ఇంతకు ముందు(ప్రజాబలం )పేపర్లో ఈ వసతి గృహం గురించి ఒకటి రెండు సార్లు కథనాలు వచ్చిన స్పందించని అధికారులు,ఇది తెలుసుకున్న (బిఆర్ఎస్ )పార్టీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఈ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, మంగళవారం నాడు ప్రజాబలం ప్రతినిధి ఉదయం 7:30 గంటలకు ముదిమాణిక్యం ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఈ వసతి గృహంలో ఉండాలంటే చాలా ఇబ్బందిగా ఉందని ఒకటే వాష్ రూమ్ ఉండడంవల్ల, స్నానాలు చేసుకోవడానికి,బట్టలు ఉతుకోవడానికి,అలాగే టాయిలెట్ కి వెళ్ళాలి అంటే ఆరు బయటకు వెళ్లాల్సి వస్తుందని రాత్రి సమయంలో చాలా ఇబ్బందిగా ఉందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వేరే ఏదైనా అద్దె భవనంలోకి మార్చి నూతన భవనాన్ని నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు,ఉదయం 9 గంటల వరకు వేచి ఉన్న హాస్టల్ వార్డెన్ రవీందర్ రాకపోవడంతో ఫోన్ చేయగా వార్డెన్ మాట్లాడుతూ మా పై అధికారులకు ఈ వసతి గృహం గురించి సమాచారం అందిస్తే,( ఏఎస్ డబ్ల్యూ )శంకర్ సార్ వచ్చి ఇక్కడ పరిస్థితిని గమనించి వేరే ఏదైనా అద్దె భవనంలోకి మార్చుదాం అని ఇదే గ్రామంలో ఒక భవనం నిర్మాణ దశలో ఉంది అది పూర్తి అయిన వెంటనే దానిలోకి మారాలని సూచించారని ప్రస్తుతం ఏదైతే పూర్తిగా డ్యామేజ్ అయిన రూమ్ ఉందో దాంట్లోకి మంచాలు ఇతర సామాగ్రి ఉంచాము అని తెలిపారు,అయితే ప్రస్తుతం వర్షాకాలం కావడంతో అపరిశుభ్రత కారణంగా విషజ్వరాలు వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉంది కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని ఆయా గ్రామాల పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలి
## :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగష్టు –05: (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుదవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆగష్టు 11 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు.

జిల్లాలోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఆగష్టు 11 రోజున స్కూల్, కాలేజీ, ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని, ఒక వేళ ఈ రోజున మిస్ అయిన పిల్లలకు ఆగష్టు 18 నాడు మాప్ ఆప్ డే నాడు తప్పక అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని, అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వామ్యులు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫెక్టులు ఏమి ఉండవవని ప్రజల్లో,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి రజిత మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి వేయాలని, గ్రామాల్లో పట్టణంలో ముందుగా చాటింపు చేయాలని సూచించారు.

1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలందరికి సగము మాత్రను పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసి పూర్తిగా నమలమని చెప్పాలని, మాత్రలను ఇచ్చే సమయంలో త్రాగు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

ఈ సమావేశం లో డి.ఎం.హెచ్.ఓ. డా. రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. పెంచాలయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి వినోద్ కుమార్ డి.డబ్ల్యూ.ఓ, లక్ష్మి రాజం, డిపిఆర్ఓ, వి.శ్రీధర్, డి.పి.ఓ షరీఫ్దీన్ మున్సిపల్ కమిషనర్లు ,ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 58 మందికి జరిమానాలు.

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.
### సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ.




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 5 (ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 58 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పోలీసులుమంగళవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 58 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు సిరిసిల్ల మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## హామీలను అమలు చేయని ప్రభుత్వం టిడిపి

పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల పంచాయితీ బుచ్చంపల్లి గ్రామంలో మరియు ముసలిరెడ్డిపల్లి(పంచాయతీ) ముసలిడిపల్లి గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, కవలకుంట్ల మాజీ సర్పంచ్ అడ్వకేట్ ప్రభాకర్ మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు.రాజీవ్ భాషా. మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు. నారాయణ. పీరయ్య. పెరుగు రామయ్య. సుబ్బరాయుడు. తిరుపతయ్య. కోల్లయ్య . కృష్ణారెడ్డి.ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అని రాష్ట్రవ్యాప్తంగా వైసిపి చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక సంవత్సరం పూర్తి అయిన తర్వాత ఎలక్షన్లకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి ప్రజలకు మోసం చేసి అధికారంలోకి రావటం జరిగిందని. సూపర్ సిక్స్ పథకాల్లో గత సంవత్సరంలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఇంతకుముందు జగనన్న ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం నవరత్నాల కార్యక్రమాన్ని పూర్తిచేయడం జరిగిందని ఇప్పుడు ప్రజలందరూ గమనిస్తున్నారని. ఇప్పుడు బాధపడుతున్నారని. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం. అభివృద్ధికి తొలి అడుగు అని మళ్ళీ ప్రజల్లోకి కరపత్రాలు తీసుకొని రావడం జరుగుతున్నదని. నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగాయని. విద్యుత్ చార్జీలు పెరిగాయని.విద్య. వైద్యం. వ్యవసాయం. పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతు లు అప్పుల పాలై అవస్థలు.పడుతున్నారని. గత ప్రభుత్వంలో రైతులకు మంచి గిట్టుబాటు ధర లు ప్రభుత్వం కల్పించిందని ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పుడు అలా జరగడం లేదని రైతులు వాపోతున్నారు. ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

## నీటిని అడ్డుకుంటున్న రైతులపై చర్యలు తీసుకోండి


చెరువు వద్ద బిస్మిట్ గద్దెను ధ్వంసం చేసిన దృశ్యం

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ప్రజాబలం ఆగస్టు 5) సంగారెడ్డి జిల్లా** : సింగూరు ఎడమ కాలవ ద్వారా, జోగిపేట లోని కొత్తచెరువులోకి వచ్చే నీటిని అడ్డుకుంటున్న, ఆ గ్రామాల రైతులపై చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేస్తూ, ఆందోల్ ఇరిగేషన్ కార్యాలయంలో, ఇరిగేషన్ శాఖ అధికారులకు, జోగిపేట కొత్తచెరువు ఆయకట్టు రైతులు, ఫిర్యాదు చేశారు, సింగూర్ కెనాల్ నుంచి పైపుల ద్వారా,జోగిపేట,కొత్తచెరువులోకి, మండల పరిధిలోని మాసనపల్లి గ్రామం నుంచి నీళ్లు వస్తాయని, మాసనపల్లి చెరువులోకి వెళ్లే కాలువ కూడా నేరుగా ఉందని, జోగిపేట,కొత్తచెరువులోకి నేరుగా నీరు రాకుండా, మాసనపల్లి గ్రామరైతులు కొందరు అడ్డుపడి, చెరువు పైపులైనును, భీష్మెంటు గద్దెను కూడా ధ్వంసం చేశారని, ఈనెల 3,న రాత్రి తాము చెరువు వద్ద చేసిన పనులను కూడా పూర్తిగా ధ్వంసం చేసి, చెరువులోకి నీళ్లు రాకుండా అడ్డుకున్న గ్రామ రైతులైన, బంటు సత్యం, పోతుగంటి అంజయ్య, బంటు నవీన్, రొయ్యల శీను, గౌండ్ల అంజయ్య,ల పై చర్యలు తీసుకోవాలని,తమపైదాడికి వారు ప్రయత్నించారని, ఫిర్యాదులో రైతులు పేర్కొన్నారు, ఈ చెరువులోకి వచ్చే నీటిని అడ్డుకుంటున్న వారిపై అధికారులు చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని, జోగిపేట కొత్తచెరువు ఆయకట్టు రైతులు అధికారులను కోరారు....

# మీనాక్షినటరాజన్ ని కలిసిన ఇల్లందకుంట దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 5** ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలసిన ఇల్లందకుంట మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు హలో బీసీ చలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి నుండి ఢిల్లీ కి ప్రత్యేక రైల్లో వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ని కలసి కాంగ్రెస్ పార్టీ సంస్థ గత విషయాలు చర్చించడం జరిగింది. రాబోవు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించి వారు పార్టీ కి చేసిన సేవ కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా దానికి ఆమె సానుకూలంగా స్పందించి సమీకరణాలు చూసి రాబోయే రోజులలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# వేములవాడ మండలంలో తల్లిపాల వారోత్సవాలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి, వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట -2,ఫాజుల్ నగర్-2,తూర్కశి నగర్ లో ఐసిడిఎస్, సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు సూపర్వైజర్లు అంజమ్మ, సరిత ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు అంగన్వాడీ టీచర్ల పర్యవేక్షణలో జరిగినవి. తల్లిపాలు వారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని తల్లులు, పాలిచ్చే స్త్రీలు, తల్లిపాల ప్రాముఖ్యతను చెప్పడం కోలో ట్రమ్ ( మొదటి పాలు ) యొక్క వివరణ మరియు దానిలో విటమిన్లు( ఏటిఈకే) మరియు రోగ నిరోధక శక్తి కోసం ప్రతి రోదకాల సమృద్ధిగా ఉంటుంది. శిశువులకు మొదటి





ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచన. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రగిరి పద్మ, హనుమాజీపేట అమృత, ఫాజుల్ నగర్ యేసుమణి, ఆశ వర్కర్లు, తల్లులు, గర్భిణీ స్త్రీలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు

# కక్ష సాధింపులతో పాలన కొనసాగుతుంది

## బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి**/తెలంగాణ భవన్ లో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పాయింట్ ప్రజెంటేషన్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎల్ఈడి ద్వారా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్,మాణిక్ రావు,మాజీ ఎమ్మెల్యే లు భూపాల్ రెడ్డి,చంటి క్రాంతి కిరణ్ వీక్షించారు అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ

చింతా ప్రభాకర్ గారి కామెట్స్...

రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని చరిత్రలో చూడలేదు... కక్ష సాధింపులతో రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారు పాయింట్ ప్రజెంటేషన్ కాళేశ్వరంపై వాస్తవాలను మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్రానికి , దేశానికి కూలంకుషంగా వివరించారు రేవంత్ రెడ్డి దుశ్చర్య బిఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు తీర్చుకోవడానికి అవస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తున్నారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రారంభం కాకముందే కావాలనే కరెంట్ కట్ చేశారు ఇంత దుర్మార్గమా కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గం కూడా సంతోషంగా లేరు గతంలో కెసిఆర్ పాలనలో సంక్షేమం అభివృద్ధి సమపాలనగా జరిగిందికాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు, డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

మాణిక్ రావు గారి కామెంట్స్ ...

కాళేశ్వరం ప్రాజెక్టుతోనే రైతులకు ప్రయోజనం అయ్యింది... రైతులకు మంచి చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిందలు వేయాలని తప్పుడు ఆరోపణలు చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా మాజీ మంత్రి హరీష్ రావు చాలా ఓపికగా కృష్టంగా వివరించారు కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు ఊరుకోరు కేసీఆర్ మీద కక్ష సాధింపు లో భాగమే కాళేశ్వరం పై కాంగ్రెస్ అసత్య ఆరోపణలు...

చంటి క్రాంతి కిరణ్ కామెట్స్...

కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణలను హరీష్ రావు సవివరంగా చెప్పడం జరిగింది కాళేశ్వరం కూలిపోయిందని తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ఆరాటపడుతుంది అదే తప్పుడు ప్రచారాన్ని అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రయోజనం పొందే ప్రయత్నం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై తప్పుడు ఆరోపణలను మాజీ మంత్రి హరీష్ రావు పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంక్షిప్తంగా వివరించారు కాళేశ్వరం పిల్లర్ కుంగడం పై కాంగ్రెస్ కుట్ర ఉంది ప్రాజెక్ట్ లు డ్యామేజ్ అయితే వెంటనే మరమ్మతులు చేస్తున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బాధలం చేయాలని చూస్తున్నారు ఇండియా కూటమి ఆధ్వర్యంలో భవిష్యత్తు లో చంద్రబాబు ప్రధాని కావాలని వార్తలు వస్తుంటే ...చంద్రబాబుకు ప్రయోజనం చేకూర్చాలని రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తుంది గోదావరి నీళ్ల ఆంధ్రుకు తరలించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుంది

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కామెంట్స్...

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రభుత్వాలు అసంతృప్తి గా ఉన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్ రెడ్డి సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది... కాళేశ్వరం పై కాంగ్రెస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నే రైతులకు నీళ్లు అందాయి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తప్పుడు ఆరోపణలు చేస్తూ కేసీఆర్, హరీష్ రావు లను బాధలం చేయాలని చూస్తున్నారు అన్ని అనుమతులు తీసుకోవాలని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రాణహిత చేవెళ్ళకు పర్మిషన్ లేదు... ప్రాజెక్ట్ కట్టకుండా జల యజ్ఞం పేరుతో ధన యజ్ఞం చేసుకున్నారు,అవినీతికి పాల్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ... రైతులకు నీళ్లు ఇవ్వాలనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అని అన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి.

## రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) ఆగస్టు 5 :** విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సూచించారు.

మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.



ఈ రోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు.

అనంతరం స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి వై టి సి లో భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న నీటి వరదలకు అత్యవసరంగా సహాయక చర్యలుఅందించుటకు సిద్ధంగా ఉన్న 25 మంది ఏన్ డి ఆర్ ఎఫ్ బృందం ఉపయోగించు పరికరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, డి డి పోచం, మండల ప్రత్యేక అధికారి రాంపతి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది

**బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి ఆద్వర్యం లో 300 మంది బిజెపి లో చేరిక**

**బిజెపి ఉద్యమాల ఫలితాలతోనే పార్టీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ**

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు**

**ఇప్పుడు ప్రజలు బిజెపి ని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు**

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**



హైదరాబాద్(పెద్దపల్లి) ఆగస్టు 5 (ప్రజాబలం న్యూస్ )బీ పెద్దపల్లి జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో భాగంగా, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో, బీఆర్ఎస్ కు చెందిన నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి గారు.. తన అనుచరులతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 300 మంది కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరారు.పార్టీలో చేరిన వారికి రాంచందర్ రావు కండువా కప్పి బిజెపి పాఎర్తి లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది.ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ అవినీతి పాలనను చూసారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలనను కూడా చూశారు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయలేదు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయలేదు. గతంలో బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నాయకత్వంలో మాత్రమే బిజెపి ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నిరంతరం పోరాటం చేసింది. కానీ ఆ పోరాటాల ఫలితాలను కాంగ్రెస్ పార్టీ పొంది, ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఇప్పుడు ప్రజలు బిజెపి ని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన యాతన అనుభవిస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయం చేసేవారు అధికంగా ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం అవసరానికి మించిన ఎరువులను రాష్ట్రానికి అందిస్తోంది. ఎక్కడా ఎరువుల కొరత లేదు.2024%-%25 రబీ సీజన్లో రాష్ట్రానికి అవసరమైన యూరియా పరిమాణం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, కేంద్రం 12.47 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసింది. అంటే అవసరానికి మించి అధికంగా ఇచ్చింది.అయినా కూడా రాష్ట్రంలో ఎరువులు బ్లాక్ మార్కెట్కి చేరుతున్నాయి. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల జరుగుతోంది.ఎరువుల దుకాణాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి నియంత్రణ లేదు. మానిటరింగ్ లేకపోవడం, వ్యవసాయ శాఖ అలసత్వం, బ్లాక్ మార్కెట్ నిరోధించడంలో విఫలమవడం ప్రధాన కారణాలు.బ్లాక్ మార్కెట్కు ప్రోత్సాహం ఇస్తూ దళారులకు సహకారం అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.రైతులకు యూరియా కొరత తీరేందుకు రూ. 6300 కోట్ల వ్యయంతో కేంద్రం రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునఃప్రారంభించింది.పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు రూ. 20 వేల కోట్ల అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ఆగస్టు 2న పీఎం కిసాన్ 20వ విడత నిధులుగా దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 20,500 కోట్లు నేరుగా జమచేయడం జరిగింది.ఎన్టీపీసీ ద్వారా 2600 మెగావాట్లతో పాటు ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ద్వారా 4310 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత కూడా మోదీ ప్రభుత్వానిదే.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి జిల్లాను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పింది. కానీ గత 19 నెలల పాలనలో ఈ జిల్లాను పూర్తిగా విస్మరించింది. అందువల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీని క్షమించరు.రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక మాటతప్పింది.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున తాత్కాలికంగా రెండు విడతల్లో కేవలం రూ. 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసింది.ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచిపోయింది. మరోవైపు కేంద్రం మాత్రం వేలకోట్ల రూపాయలతో రైతుల సంక్షేమం కోసం పనిచేస్తోంది.మోదీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీని ఆయా కంపెనీలకు చెల్లించి రైతులకు తక్కువ ధరకు ఎరువులు అందిస్తోంది. ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్రంలో మాత్రం బ్లాక్ మార్కెట్కు ఎరువులు తరలిస్తూ ఎరువుల కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమవుతోంది.కాంగ్రెస్ పార్టీ కేవలం కులాలు, మతాలతో రాజకీయం చేస్తోంది. ప్రజల సంక్షేమం వైపు అసలు దృష్టి లేదు.తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ను కాంగ్రెస్ విడుదల చేసింది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది.కానీ ఇప్పుడు ఆ 42% బీసీ రిజర్వేషన్లలో 10% మతపరమైన ముస్లింల రిజర్వేషన్లను చేర్చే ప్రయత్నం చేస్తోంది.బీసీలకు న్యాయం చేయాలంటే నిజమైన 42% రిజర్వేషన్లను అమలు చేయాలి. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం.బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టంలేకనే, ఢిల్లీలో ధర్నాల పేరుతో నాటకాలు ఆడుతోంది కాంగ్రెస్.దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిందేమీ లేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎప్పుడూ బీసీని ముఖ్యమంత్రిగా నియమించలేదు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీసీలను మోసం చేసింది. నమ్మకద్రోహం చేసింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి బూత్ స్థాయి నాయకుడు ఐకమత్యంగా కృషి చేయాలి.

## అగ్రహారం జోడు ఆంజనేయ ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించాలి.

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** జోడాంజనేయ ఆలయంలో అభివృద్ధి పనులు మొదలుపెట్టాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లోని జోడు ఆంజనేయ ఆలయం వద్ద 31 లక్షల రూపాయలతో ఆర్చి, ప్రాకారం, సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మంగళవారం రోజున ఆలయం ను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆలయ ఈవో శ్రీనివాస్ కు, అధికారులకు పలు సూచనలు చేశారు. సిరిసిల్ల- కరీంనగర్ ప్రధాన రహదారి మధ్య నుంచి 50 ఫీట్ల దూరం నుంచి ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

టెండర్ ప్రక్రియ ఇటీవలి కాలం పూర్తి అయిందని వెల్లడించారు

## అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఎ కేసు నమోదు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 05**సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. మంగళవారం తనిఖీలలో భాగంగా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం పరిధిలోని రొమ్మిపూర్ ఆమ్లెట్ గ్రామంలో సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేసిన మెగా ఇంజనీరింగ్ %డ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డీజిల్ బంక్ పై 6ఎ కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... డీజిల్ బంక్ వారు ఫామ్ - బి అనుమతి లేకుండా అక్రమంగా 8 వేల 141 లీటర్ల డీజిల్ ట్యాంకులలో నిలువ చేశారని, తెలంగాణ పెట్రోలియం ప్రోడక్ట్ 2016 ప్రకారం ఎవరైనా 2 వేల 500 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్ నిల్వ చేసుకున్నవారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి లైసెన్స్ లేకుండా డీజిల్ నిల్వ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ను ఆకస్మిక తనిఖీ

**పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన.**

**ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ నేరాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**

**ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/**మంగళవారం నాడు పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. గారు ఈ సందర్భంగా రికార్డుల మెయింటెనెన్స్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డును తనిఖీ చేశారు. పెండింగ్ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు,ఆస్తి సంభందిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్ గా గుర్తించి, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని/ ఆధునిక సాంకేతికతను అందించుకోవాలని సూచించారు,జిల్లాలో పటాన్ చెర్వు సబ్-డివిజన్ ఏరియాలో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, సైబర్ నేరాల నివారణ గురించి ప్రజలలో విధ్యా సంస్థలాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ పన్నిన వలలో చిక్కుతున్నారని, ఈసీ మనీ అనేది సైబర్ నేరగాళ్ల పన్నాగం అని గుర్తించాలని యువతకు సూచించారు,నేరాల నియంత్రణ, జరిగిన నేరాలను చేధించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ ధాబాలు, పెట్రోల్ పంపులు, విధ్యా సంస్థలు, షాప్స్ లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు,అనంతరం పోలీసు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాది దారులతో స్వయంగా మాట్లాడుతూ.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,పటాన్ చెర్వు పోలీసులు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. పోలీసు శాఖ మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి పోలీసు శాఖ పని తీరుపై ప్రజల అభిప్రాయం చాలా అవసరం అని అన్నారు.




## భీమా చేసుకొని కుటుంబాలకు బాసటగా నిలవండి

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 5** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు విధిగా ప్రమాద భీమా చేసుకొని మీ కుటుంబాలకు బాసటగా నిలవాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు.మంగళవారం జమ్మికుంట పట్టణంలో వీధి వ్యాపారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థిక ఎదగాలని, వారి కష్టమే వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెల్తుందన్నారు. ఇప్పటి వరకు విధి వ్యాపారులు 10వేలు, 20వేలు, 50 వేలు లోన్ తీసుకుని చెల్లిస్తున్నారు. అదే మాదిరిగా సిఐజి (కామన్ ఇన్ట్రేస్ట్ (గ్రూప్) లుగా 5 నుండి 20 మంది గా ఏర్పడి, ఒకే వృత్తి వారిని గుర్తించి వారికి 5లక్షల వరకు లోన్ ఇప్పియవచ్చు అని ఆయన వారికి వివరించారు. వీధి వ్యాపారులకు అందరికి ఐడి కార్డులు ఉండాలని, ఐడి కార్డు లేని వారు తీసుకోవాలని వారు సూచించారు. ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్కరు భీమా తప్పని సరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ శ్రీకాంత్, సిబ్బంది,సీ ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల లతో పాటు వీధి వ్యాపారులు సలీం, శ్రీను, రాములు, భద్రయ్య, సునీల్ శెట్టి, రమాదేవి, సరోజనలతో పలువురు పాల్గొన్నారు

## మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తి రిమాండ్ కు తరలింపు.

### వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలం పట్టెంల గ్రామానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తి ఒక మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించడం, వీడియో తీయటకు ప్రయత్నం చేయడం వంటి చర్యల కారణంగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన, మహిళలను శారీరకంగా, మానసికంగా హింసించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహిళలు వారిపై జరుగుతున్న చర్యలు మౌనంగా భరించవద్దు అని, ధైర్యంగా ముందుకు వచ్చి సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ జిల్లా షీ టీంకు గాని సంప్రదించాలని సూచించారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలి.

**రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**

**గొల్లపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన.**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పిలుపునిచ్చారు.

కొనరావుపేట మండలంలోని మర్తన్నపేట పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కలకుంట్ల రమణ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటిని త్వరితగతిన పూర్తి చేసుకుంటూ ఉండడం పై హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఇంటిని పూర్తి చేయడంపై యజమానురాలిని అభినందించారు. ఇంటికి



బేస్మెంట్, రూఫ్ లెవెల్ కింద ఇప్పటికే రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. ఆర్ సి లెవెల్ పూర్తి అయినందున ( మూడవ) చివరి చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.

తన భర్తకు కంటి సమస్య ఉందని, ఆదుకోవాలని రమణ కలెక్టర్ కు విన్నవించారు. రమణ భర్తకు సిరిసిల్ల పట్టణంలోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అధికారులకు సూచించారు



## భక్తులకు మెరుగైన సేవలు ..పారదర్శకతతో జవాబుదారీ పాలన

**డిజిటల్ సంతకాలు బి ఫైళ్ళ ఆన్లైన్ ట్రాకింగ్బి సిబ్బందికి శిక్షణ**

**గుట్ట దేవస్థానంలో పంద్రాగస్టున ఈ బి ఆఫీస్ ప్రారంభం**



**యాదగిరిగుట్ట , ఆగస్టు 5 (ప్రజాబలం న్యూ స్)టీ:** తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వడివడిగా అడుగులు వేస్తోంది. నిత్యం వేలాదిగా వచ్చే భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్. వెంకట్రావు చేస్తున్న కృషికి స్థానిక భక్తుల నుండి కూడా హర్ష వ్యక్తం అవుతోంది. కార్యాలయ పనితీరు పేపర్ లెస్ గా మార్చేందుకు,పాలనలో పారదర్శకత ,అధికారులు ,సిబ్బందిలో జవాబుదారితనం పెంచేందుకు, పనుల సమర్థతను మెరుగుపరిచేందుకు ఉపయుక్తమైన ఈ బి ఆఫీస్ వ్యవస్థను దేవస్థానంలో ప్రవేశపెట్టారు. ఇప్పటికే ఈనెల రెండవ తేదీన దేవస్థానం ఉద్యోగస్తులందరికీ శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ నిపుణులు ఉద్యోగులకు డిజిటల్ సంతకాల వినియోగం ,అలాగే ఫైళ్ళ ఆన్లైన్ ట్రాకింగ్, ఈ బి ఆఫీస్ ద్వారా పనితీరు వెలుగుదలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ ఈబి ఆఫీసు అమలుతో భక్తులకు వేగవంతంగా, నాణ్యమైన, పారదర్శకమైన సేవలను అందించగలుగుతామని అన్నారు .ఇదిలా ఉండగా ఈబి ఆఫీస్ ను ఈనెల 15వ తేదీ పంద్రాగస్టు రోజున అధికారికంగా ప్రారంభించేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

## జోగిపేట ఎస్సై పాండు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 5 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ మండల పరిధిలో గల దానంపల్లి, గ్రామానికి చెందిన, ఆరె సత్యం, రెండు సోలార్ సిసి కెమెరాలను, జోగిపేట పట్టణానికి చెందిన బోయిని ప్రవీణ్,తరఫున ఎస్సై,పాండు,కు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిఘా నేత్రాల వల్ల నేరాలు అదుపులో ఉంటాయని ఎస్సై పాండు తెలిపారు, మనపట్టణం,మనరక్షణ, మనబాధ్యత, అనే సంకల్పం ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు, పోలీసులకు నిఘా నేత్రాల వల్ల నేరపరిశోధనలో సహకరిస్తాయని పేర్కొన్నారు, ప్రజా శ్రేయస్సు, సమాజ సేవలో భాగంగా సీసీ కెమెరాలు అందజేసిన, ఆరే సత్యం,ను ఎస్సై శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గౌస్ తదితరులు పాల్గొన్నారు..

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆథవాలే ) పార్టీలో చేరికలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 5:** మందమర్రి పట్టణంలోని పలువురు యువకులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా( అతవాలే ) పార్టీ లో చేరారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి అధ్యక్షతన స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ పిండి రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా తుంగపిండి రమేష్ పలువురికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి అభివృద్ధిలో ఆమడ దూరంగా ఉన్నదని సింగరేణి బొగ్గు గనులు మూతపడగా నిరుద్యోగ సమస్య ఏర్పడి వేరే పట్టణ ప్రాంతాలకు జీవనోపాధి కోసం వలసలు వెళు తున్నారన్నారు. మందమర్రిలో లెదర్ ఫ్యాక్టరీ ( లీడ్ క్యాప్ ) ఆరంభంలోనే అంతమైందని దానిని పునః ప్రారంభిస్తే ఇక్కడ ఉన్న నిరుద్యోగ యువకులకు ఎంతో కొంత మేలు జరుగుతుందన్నారు. మందమర్రిలో పలు భూగర్భ గనులను ఏర్పాటు చేస్తే మందమర్రికి మరల పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎం.డి రహమత్ ఖాన్, జిల్లా ఇన్చార్జ్ పులిపాక శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ గరిగే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి లక్కాకుల శ్రీనివాస్, కన్నూరి కృష్ణ, దర్శనాల వెంకటస్వామి, దుర్గం చరణ్, జాడి రాజయ్య, కుమ్మరి శంకర్, దుగుట కిష్టయ్య, దుర్గం పవన్, జాడి పోచం, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మహంకాళి ఆలయంలో గాజుల మహోత్సవం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 5** మంచిర్యాల జిల్లా మందమర్రి బురద గూడెంలోని త్రిశక్తి అష్టలక్ష్మి మరియు కామాఖ్య దేవి ఆలయంలో మహంకాళి దేవాలయంలో అమ్మవారికి గాజుల మహోత్సవం సందర్భంగా మంగళవారం భక్తులు గాజుల కుంకుమ అర్చన నిర్వహించారు. ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ మందమర్రి పట్టణంలో శ్రావణ ఏకాదశి పురస్కరించుకొని మహిళలు గాజుల మహోత్సవం కుంకుమార్చన సౌభాగ్య వృద్ధికై ఆయువు ఆరోగ్యాలు అందరికీ బాగుండాలని ఈ గాజుల మహోత్సవం పూజ జరిపించడం జరిగిందన్నారు అలాగే పూజ చేయడం వలన సకల అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగి ఉంటారని అన్నారు. అలాగే ఈ గాజుల పూజ మహోత్సవంలో సుమారు వెయ్యి మంది గాజుల పూజ మహోత్సవంలో పాల్గొన్నారు పూజా అనంతరం భక్తు లో అన్నప్రసాదం స్వీకరించారు

# విద్యార్థులకు చేరువలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 :** ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు చేరువలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మరమ్మత్తులు అవసరం కలిగిన పాఠశాల భవనాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో రామ్ నగర్ లో గతంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమైనందున,స్థానిక విద్యార్థులకు విద్యను అందించేందుకు నూతనంగా పాఠశాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 :** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్ తో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు,ల్యాబ్, రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో పొందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృశ్య వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు,సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికరించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవాలని,వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సమయపాలన పాటించాలని తెలిపారు. మండలంలోని మల్లిడి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం నిర్వహణను పరిశీలించారు.మొక్కల నిర్వహణ సక్రమంగా లేనందున పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సరీలో మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం లో భాగంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని, సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని,వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.తరగతి గదులు, వంటశాల,మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 :** ప్రజా సంక్షేమం లో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రజా సంక్షేమం లో భాగంగా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ క్రమంలో మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సందర్శించి పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని,సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.తరగతి గదులు, వంటశాల,మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 10వ తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల విశ్రాంత ఉద్యోగులకు..నగదు రహిత చికిత్సల ఆరోగ్య కార్డులు

## ఆరోగ్య కార్డుల జారీకి మంత్రి కొండా సురేఖ సానుకూల స్పందన

## హర్షం వ్యక్తం చేసిన కార్యనిర్వాహక అధ్యక్షుడు ఊడెపు నరసింహారావు



హైదరాబాదు/ యాదగిరిగుట్ట, ఆగస్టు 5: (ప్రజాబలం న్యూస్ )ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా తమకు కూడా నగదు రహిత ( క్యాష్ లెస్) ఆరోగ్యకార్డులు జారీ చేయాలని చేసిన విజ్ఞప్తికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య కార్య నిర్వహక అధ్యక్షుడు ఊడెపు నరసింహారావు తెలిపారు. వేములవాడ, యాదగిరిగుట్ట ,భద్రాచలం దేవస్థానం విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య నేతృత్వంలో సోమవారం మంత్రిని కలిసి విన్నవించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఉద్యోగ పెన్షనర్ల ఆరోగ్య స్కీంకు నిర్ణయించిన కంట్రిబ్యూషన్ను తాము చెల్లించేందుకు గతంలోనే అంగీకారం తెలిపామని చెప్పారు . పరిమితులు లేని నగదు రహిత ఆరోగ్య చికిత్సల సౌకర్యం కల్పించడం విశ్రాంత ఉద్యోగులకు లభించిన వరంగా భావించడం జరుగుతుందని నరసింహారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ( 6 ఏ) దేవాలయాల విశ్రాంత ఉద్యోగుల సెంట్రల్ సమాఖ్యకు తాము అనుబంధంగా ఏర్పడినా మన్నారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో తనతోపాటు గౌరవ అధ్యక్షులు కే. శేషాచార్యులు, ఏ .శంకరయ్య ( వేములవాడ), భద్రాచలం నుండి వేద పండితులు, సెంట్రల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కూడా ఉన్నారని నరసింహారావు వివరించారు. త్వరలో తమకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నగదు రహిత చికిత్సల ఆరోగ్య కార్డులు అందు తాయన్నారు.

# జి.హెచ్.ఎం.సీ, మణికొండ మున్సిపాలిటీ మద్యలో నలుగుతున్న ప్రజలు




రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 5 ఆగస్టు 2025భారత రాష్ట్ర సమితి మణికొండ క్రిస్టియన్ మైనారిటీ విభాగపు ఉపాధ్యక్షుడు బెన్నీ మరియు స్థానిక నాయకుడు సుదీప్ ఆద్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనీ వై.ఏస్.ఆర్ చర్చికి రావడం జరిగినది. ఇట్టి సందర్భముగా హుడా కాలనీ తానీషా నగర్ లో కట్టిన అంబియన్స్ కోర్టు అపార్ట్మెంట్ వెనుక ప్రక్కన మరియు భాగ్యలక్ష్మి కాలనీ చివరలో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఓ.యూ కాలనీ పరిధిలోని అపార్ట్మెంట్ కు సంబంధించిన డ్రైనేజ్ వ్యవస్త సరిగా లేనందువలన డ్రైనేజ్ నుండి విడుదలైన కలుషితమైన అశుద్ధ జలాలతో పొంగి పొర్లుతు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనీ వై.ఏస్.ఆర్ చర్చి లోకి రావడం మూలాన చర్చికి వచ్చిన ప్రజానీకం మరియు స్థానిక నివాస ప్రజానీకంతో అట్టి వాసనను భరించలేక పోతున్నారని తత్ద్వార పిల్లలు వయోజనులు అనారోగ్యం బారిన పడవచ్చని తీవ్ర ఆందోళన్న చెందుతున్నారు. ఈ విషయమై సంబంధిత జి.హెచ్.ఎం.సీ, మణికొండ మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి తగిన చర్యలు తీసుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నామని సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, రూప రెడ్డి, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, బానుచందర్, సుమనళిని, బాబు రావు, కందాడ ప్రవీణ్ కుమార్, చెరుకూరి బాలాజీ తది తరులు హెచ్చరిక జారీ చేయడం జరిగినది

# స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 5: కలెక్టరేట్ ఆవరణలో ఈ నెల 15న తేదిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుగనున్నందున, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్ల పై సమీక్షించారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ సంబరాలను శామీర్పేట కలెక్టరేట్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిలకించేందుకు వచ్చే వారితో పాటు ముఖ్య అతిథి, అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడుపాయాలు కల్పించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే అతిథికి పోలీస్ గౌరవ వందనంతో పాటు బందోబస్తు ఏర్పాట్లను చూడాలని పోలీస్ శాఖ కి సూచించినారు, పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని, అతిథి ప్రసంగించే చోటుతో పాటు వేదిక వద్ద రంగురంగుల పూలతో అలంకరించాలని ఉద్యానవన శాఖ అధికారులకు తెలిపారు. దీంతో పాటు ఆరోజున విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్కో అధికారులకు తెలిపారు. మైక్, సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయాలని ఐ &పి ఆర్ అధికారులకు వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందచేసేందుకు అన్ని శాఖల అధికారుల వివరాలు సిద్ధంగా ఉంచాలని తెలిపినారు . స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు జరగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్ మోహన్, పోలీస్ అధికారులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంతో పచ్చటి తెలంగాణ

## ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ సైనికుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ రెడ్డి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 5:వన మహోత్సవంతో తెలంగాణ రాష్ట్రంలో మరింత పచ్చదనం పెరగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మాజీ సైనికుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ రెడ్డి ఆద్వర్యంలో నాచారం డివిజన్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరమేశ్వర్ రెడ్డి మొక్కలను నాటి అనంతరం కాలనీవాసులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 79 వేల మొక్కలను నాటేందుకు సిద్దమైన మాజీ సైనికులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 30 వేల మంది మాజీ సైనికులు జిహెచ్ఎంసి పరిధిలో 79 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, నాచారం డివిజన్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



మంగళవారం శామీర్పేట మండలంలోని సింగరాయిపల్లి, తూముకుంట పర్యటించి ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆహార పదార్థలు సమయానికి పెడుతున్నారా, రుచికంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాలకు ఎంత మంది విద్యార్థులు రోజువారిగా హాజరు అవుతున్నారు, మెను ప్రకారం ఆహార పదార్థాలు అందిస్తున్నారా,వంట గదులు నిరంతరంగా శుభ్రంగా ఉంచాలని తెలిపారు.తరగతి రూములను కలియ తిరిగి పరిశీలించారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆమె తెలిపారు.

అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచింరు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లోనే ప్రీ ప్రైమరీ విద్య...

## అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలు గా మార్చాలి.

## తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ప్రీ ప్రైమరీ విద్యపై అవగాహన కల్పించాలి.



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు,మంగళవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ బోధనా విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల లో చేర్పేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. ఎవరు కూడా ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పకుండా అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు మెరుగైన ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడి కేంద్రాల్లోనే లభిస్తుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే అంగన్వాడీ కేంద్రాలకు తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలన్నారు,ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు పిల్లలకు ఇచ్చే ఆహారం మెనూ ప్రకారం ఉండాలన్నారు ప్రతి చిన్నారికి అవసరమైన పోషకాహారం అందించాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బంది పై ఉందన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్య బోధనలు బోధన ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని పిల్లల అభివృద్ధి పై అసైన్మెంట్ కార్డులలో విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, అంగన్వాడి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

# డిజెఎఫ్ 5వ జాతీయ మహాసభను విజయవంతం చేయండి

## లక్షెట్టిపేట మండల అధ్యక్షుడు రాంపల్లి మధు చారి



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 05 : మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని స్థానిక విశ్రాంతి భవన ఆవరణలో సోమవారం డిజెఎఫ్ మండల అధ్యక్షుడు మధుచారి ఆధ్వర్యంలో ఈనెల10న పెద్దపల్లిలో జరిగే 5వ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కుకునపెల్లి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం విదుదల చేయబోయే అక్రిడేషన్ కార్డులు అందరికి అందేలా చూడాలని, విలేకరులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులను ఇవ్వాలని, విలేకరుల పిల్లలు చదివే పాఠశాలలో అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా ఫీజులో పూర్తిగా రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేకరులు భాను చందర్, తిరుపతి,రమేష్,మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల సందడి.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం రోజున భక్తుల సందడి నెలకొంది. సోమవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు మంగళవారం వేకువజాము నుండి బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు తయారు చేసుకొని, నెత్తిన బోనంతో, కుటుంబ సమేతంగా, డప్పు చప్పుల మధ్య, శివసత్తుల నృత్యాల మధ్య ఆడంబరంగా బోనాలను బద్ది పోచమ్మ అమ్మవారి కి సమర్పించారు. భక్తులు తమ పిల్లాపాపలను, తమ పాడి పంటలను, చల్లంగా చూడాలని, తమ కోర్కెలు నెరవేరాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తులతో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసినారు

# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో మొబైల్ రికవరీ మేళ...






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/**మంగళవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళ"లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపియస్. సెల్ ఫోన్ బాదితులకు రికవరీ చేసిన ఫోన్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత వారం రోజుల క్రితం జిల్లా ఐటి, సైబర్ సెల్, ఎస్-న్యాబ్ సిబ్బందితో స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించి, 259 సెల్ ఫోన్ లను మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేయడం జరిగందని జిల్లా ఎస్పీ గారు వివరించారు. వాటిని ఈ రోజు "మొబైల్ రికవరీ మేళ" కార్యక్రమం ద్వారా బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని ఈ రోజుల్లో, మన యొక్క రహస్య సమాచారమైన బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన సైబర్ నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు.

మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు,సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై(డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) ను 17-మే-2023లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సిఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు,ఆన్లైన్ బెట్టింగ్, బెట్టింగ్ యాప్స్ మాటున సైబర్ నేరగాళ్లు పొంచి ఉన్నారని గుర్తించాలని, ఆన్లైన్ బెట్టింగ్ ఆడినా, ప్రమోట్ చేసినా,అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అని, కస్టమ్స్ అధికారినని, వీడియో కాల్స్ చేస్తే నమ్మరాదని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి అనవసర లింకు లను ఓపెన్ చేసి సైబర్ నెరగాళ్ల పన్నిన ఉచ్చులో పడకూడదని అన్నారు.

ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లైతే వెంటనే 1930కు కాల్ చేసి గాని, సైబర్ క్రైమ్ పోర్టల్ లో గాని ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు. ఈ స్పెషల్ టీమ్స్ ఇంచార్జ్ కిరణ్ కుమార్ ఇన్స్పెక్టర్, సైబర్ సెల్ టెక్నికల్ అసిస్టెంట్ రాజలింగం, రవి, స్నేహిత, భవానీ, హరి కృష్ణ, శ్రీహరి,ఇర్ఫాన్ అలీ,సుమ,మమత,హరీష్ ఇందిరా,జ్యోతి, సతీష్, దీపక్ తదితర ఐటి సెల్ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని సిబ్బంది ఎస్పీ అభినందించారు

## ఇందిరమ్మ కాలనీ తంగళ్ళపల్లి లో కాంగ్రెస్ నేతల సమావేశం.

### రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యం.

### తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ),** టిపిసిసి పిలుపుమేరకు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం లక్ష్యంగా తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో మంగళవారం రోజున ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆదేశాల మేరకు, ఇందిరమ్మ కాలనీకి ఇన్చార్జిలుగా నియమించబడిన మచ్చ శ్రీనివాస్, ఎగుర్ల ప్రశాంత్, కటకం రాజశేఖర్, గుగ్గిల శ్రీకాంత్ గౌడ్ నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన గడ్డం మధుకర్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి గ్రామాలలోని మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాలు, మహిళాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై విస్తృతంగా వివరించారు. అలాగే గ్రామాలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్ల అభ్యర్థుల వివరాలను కూడా గ్రామస్థల నుండి సేకరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్యామ్, గోరింటాకు రాజమల్లు, అంబటి ఆంజనేయులు, బల్ల లక్ష్మీపతి, భోగ రంగయ్య, దిడ్డి శ్రీనివాస్, సంపతి మల్లేశం, బండారి కిషన్, మామిడాల రమేష్, కొండ కనుకయ్య, ఆడెపు సత్యనారాయణ, వేముల కుమారస్వామి, చిలుక శ్రీనివాస్, బైరి వేణు, కొండరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేశారు

## ఫాజుల్ నగర్ గ్రామంలో మండల పరిషత్ నిధులు 2 లక్షలతో బోరు మోటర్ కు భూమి పూజ.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో మండల పరిషత్ నిధుల ద్వారా మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత - తిరుపతి సహకారంతో గ్రామ ముదిరాజ్ సొసైటీ సంఘం వద్ద బోర్ బావిని మంగళవారం రోజు వేయడం జరిగిందని ముదిరాజ్ సంఘం పెద్ద పోగుల రాకేష్ తెలిపారు. గతంలో పెద్దమ్మ గుడి వద్ద ఎంపీ నిధులతో ఐమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ముదిరాజ్ సంఘానికి బోరు వేయడం జరిగిందన్నారు. మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత - తిరుపతి సహకారంతో సంఘానికి నిధులు రావడం చాలా సంతోషంగా భావిస్తూ ముందు ముందు కూడా వారి సహకారం ఉండాలని కోరుతూ గ్రామ నాయకులు చిందం కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామములో మొన్నటికి మొన్న మండల పరిషత్ నిధులతో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు డైనింగ్ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ చేసుకోవడం జరిగిందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు మరియు గ్రామ బిజెపి నాయకులు, లక్కాకుల కుమారస్వామి, గంగుల ప్రసాద్, బోగోజు అరుణ్ కుమార్, ఎగుర్ల రాజు, మంద శ్రీనివాస్, బొక్కెన వెంకటేశం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పోగుల సత్తయ్య, సంఘ సభ్యులు పోగుల మల్లేశం, ఉప్పరి పెద్దలు, పిట్టల లచ్చి రాజ్యం, రేపాక ప్రసాద్, ముత్యం శంకర్, ముత్యం లచ్చయ్య, మల్లె వేణి సురేష్, చీరవేణి మహేష్, రేగుల శంకర్, ఉప్పరి అంజయ్య, చీరవేణి లచ్చయ్య, రేగుల మల్లేశం, రేపాక లింగరాజు, రేపాక ప్రభాకర్, కొంతం మల్లేశం, రేపాక సత్యం తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

### యూరియా అతి వినియోగంతో కలిగే నష్టాలపై రైతులకు వివరించాలి.

### జిల్లాలో ఎరువుల కొరత లేదు.

### కొనరావుపేటలో పలు ఎరువుల, పురుగు మందు దుకాణాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** ఎరువులు, పురుగు మందుల దుకాణాల నిర్వాహకులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హెచ్చరించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణం, గౌరీ శంకర్ ఫర్టిలైజర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సెంటర్ల గోదాములలో మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఎరువులు ఉంచాలి. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా బస్తాలను ముందుగానే తెప్పించి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారో దానికి అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంచాలని, యూరియా అధిక వాడకం వలన కలిగే నష్టాలను రైతులకు వ్యవసాయ అధికారులు, దుకాణాల నిర్వాహకులు వివరించాలని ఆదేశించారు. యూరియాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై వివరించాలని తెలిపారు. జిల్లాలో యూరియా కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకవేళ యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, సీసీటీవీ కెమెరాలు లేని గోదాములలో వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఆటో బోల్తా, విరిగిన విద్యార్థి కాలు.

### ఆటోలో ప్రయాణిస్తున్న 9 మంది విద్యార్థులలో 8 మందికి స్వల్ప గాయాలు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట,( ప్రజాబలం ),** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కాలేజ్ వద్ద పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను బొప్పాపూర్ గ్రామానికి చెందిన షేక్ మల్లంగ్ తన ఆటోలో శ్రీ చైతన్య, విజ్ఞాన్ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రతిరోజు తన ఆటోలో పాఠశాలల వద్ద దింపేవాడు. మంగళవారం రోజు తన ఆటోలో సుమారు 9 మంది విద్యార్థులను ఆటోలో స్కూలుకు తీసుకు వెళ్తున్న క్రమంలో గాయత్రి డిగ్రీ కాలేజ్ వద్ద ఆటోకు వీధి కుక్క అడ్డు రావడంతో ఆటో బోల్తా పడి పల్టీలు కొట్టింది. ఈ సంఘటనలో శ్రీ చైతన్య పాఠశాల, విజ్ఞాన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 8 మందికి స్వల్ప గాయాలు కాగా, బొప్పాపూర్ గ్రామానికి చెందిన హర్షవర్ధన్(16) అనే పదవ తరగతి చదువుతున్న విద్యార్థికి తీవ్ర గాయాలై తుంటి ఎముక విరిగి,వెనుక భాగంలో నరాలు చితికినట్లు వైద్యులు తెలిపారు. విద్యార్థికి మెరుగైన చికిత్స అందించాలని ఎంఈఓ గాలి పెల్లి కృష్ణారి, విజ్ఞాన్ పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ లతీఫ్, బొప్పాపూర్ గ్రామానికి చెందిన జ్ఞానదీప్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ సాహెబ్, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, డాక్టర్ జి. సత్యనారాయణ స్వామికి విన్నవించారు . ఈ సంఘటనను తెలుసుకున్న నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ షేక్ సబేర బేగం - గౌస్, కేడీసీసీ చైర్మన్ కొండ రవీందర్రావు, ఫ్యాక్స్ చైర్మన్ అండ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండాల కృష్ణారెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, దొమ్మటి నరసయ్య, పలువురు నాయకులు ఆసుపత్రికి చేరుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆటోను, ఆటో డ్రైవర్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com